సంపుటి : 18
సంచిక : 107
Vol : 18
Issue : 107

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, శనివారం 20 జూన్ 2026
Warangal, Saturday 20 June 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00



WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859


# ఊపిరి పీల్చుకుంటున్న ప్రపంచ మార్కెట్లు



- అమెరికా-ఇరాన్ డీల్ ఎఫెక్ట్..
- హార్మూజ్ తెరుచుకోవడంతో ఆర్థిక వ్యవస్థ బూస్ట్!
- సాధారణ స్థితికి పడిపోతున్న ఆయిల్ రేట్లు..

**పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ :** అమెరికా – ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం తర్వాత ప్రపంచ మార్కెట్లు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నాయి. ఇన్నాళ్లపాటు ప్రపంచ ఆర్థిక వ్యవస్థని కుదేలు చేసిన ఈ యుద్ధం ఓ కొలిక్కి వచ్చింది. ఈ తాత్కాలిక ఒప్పందం తర్వాత ప్రపంచ మార్కెట్లలో చమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. హార్మూజ్ జలసంధి నుంచి చమురు రవాణా ప్రారంభం కావడంతో సరఫరా పెరుగుతుందనే అంచనాలు కనిపిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో శాంతి ఒప్పందంపై సంతకాలు చేసిన కొన్ని గంటల్లోనే చమురు ట్యాంకర్లు హార్మూజ్ జలసంధి నుంచి ప్రయాణం చేయడం ప్రారంభించాయి. అత్యధికంగా సౌదీ అరేబియాకు చెందిన మూడు ట్యాంకర్లు.. దాదాపు 60 లక్షల బ్యారెల్ల ముడి చమురు రవాణా చేస్తున్నట్లు తెలుస్తోంది. దాంతో శుక్రవారం (మిగతా 2లో...)

# మూసీ రివర్‌ఫ్రంట్‌పై కీలక అడుగు



- గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్..
- కేంద్ర రక్షణ శాఖ అనుమతులు
- రాజ్‌నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతులు ఇచ్చింది. మూసీ ప్రాజెక్టులో భాగంగా రేవంత్ సర్కార్ చేపట్టిన ఈ గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సీఎం రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. రక్షణ శాఖ భూముల్లో ఈ ప్రాజెక్టు నిర్మించేందుకు కేంద్రం ఓకే చెప్పింది. దీంతో వందల కోట్ల రూపాయల విలువైన భూములను బదిలీ చేసేందుకు కేంద్రం.. రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతి ఇచ్చింది. ఈ మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టులో భాగంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టును చేపట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతిపాదనలు చేసింది. అయితే అక్కడ రక్షణ శాఖ భూములు ఉండటంతో.. సందిగ్ధత నెలకొంది. దీనికి సంబంధించి.. రక్షణ శాఖ భూములను బదలాయింపు కోసం తెలంగాణ ప్రభుత్వం.. కేంద్ర రక్షణ శాఖకు విజ్ఞప్తి చేయగా.. తాజాగా దానికి అనుమతులు మంజూరు చేశారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి.. కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు, రక్షణ శాఖకు, భారత సైన్యానికి ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్‌లోని మూసీ నది ఒడ్డున (మిగతా 2లో...)



# 22న కోర్టుకు హాజరుకావాలి

- అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు సమన్లు
- స్టార్ హీరోను వెంటాడుతున్న తొక్కిసలాట కేసు
- పోలీసుల ఛార్జిషీట్‌లో ఏ11 నిందితుడిగా మారిన హీరో

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : టాలీవుడ్ ప్రముఖ నటుడు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యాయి. హైదరాబాద్ ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద పుష్ప–2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన ఘోర తొక్కిసలాట ఉదంతంలో నాంపల్లి కోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో నటుడు అల్లు అర్జున్‌కు న్యాయస్థానం తాజాగా సమన్లు జారీ చేసింది. రాబోయే సోమవారం నాడు కోర్టు ఎదుట వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని న్యాయమూర్తి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిణామం సినీ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.

**ఏ11 నిందితుడిగా అల్లు అర్జున్..!**

గతేడాది డిసెంబర్‌లో చోటుచేసుకున్న ఈ ప్రమాదకర ఘటనపై సుదీర్ఘంగా దర్యాప్తు జరిపిన చిక్కడపల్లి పోలీసులు.. నాంపల్లి కోర్టులో సమగ్రమైన ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో పోలీసులు మొత్తం 23 మందిని నిందితులుగా చేర్చారు. (మిగతా 2లో...)



# అదిగో.. ఇదిగో...

- వాతావరణ శాఖతో రుతుపవనాల దోబూచులాట
- అంచనాలు తప్పుతున్న సూచనలు
- అసలు వరుణుడు కరుణించేదెన్నడు...
- ఈనెల 21 నుంచి పక్కాగా వర్షాలు కురుస్తాయట
- దేశవ్యాప్త పరిస్థితులపై ఢిల్లీ వాతావరణ శాఖ అప్డేట్

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** రుతుపవనాలు వాతావరణ శాఖ అధికారులతో ఆటలాడుకుంటున్నాయి. తెలంగాణలోకి వచ్చినట్టే వచ్చి దోబూచులాడుతున్నాయి. ఇక అదిగో... ఇదిగో అంటూ వాతావరణ శాఖ అధికారులు తమ అంచనాలను వివరిస్తుంటే రుతుపవణాలు మాత్రం "మా ఇష్టం" అన్నట్టు ప్రవర్తిస్తూ వారి సూచనలను తలకిందులు చేస్తున్నాయి. ఈసారి వాతావరణ శాఖ మరో కీలకమైన సూచనలు జారీచేసింది. తెలంగాణలో గత కొన్ని రోజులుగా వర్షాలు లేక ఎండలు, ఉక్కపోతతో సతమతమవుతున్న సామాన్య ప్రజలకు, ఖరీఫ్ సాగు కోసం ఎదురుచూస్తున్న రైతాంగానికి భారత వాతావరణ శాఖ తీపి కబురు చెప్పింది. మందగించిన నైరుతి రుతుపవనాలు తిరిగి పుంజుకుని.. జూన్ 23వ తేదీ మంగళవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉధృతంగా కదలనున్నట్లు వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. వాతావరణంలో ఏర్పడిన అనుకూల మార్పుల వల్ల జూన్ 21 నుంచే (మిగతా 2లో...)

# తెలంగాణ వైపు పవనాలు..




- రాష్ట్రంలో బలం పెంచుకునేందుకు తహతహ
- 'ఆ ఘటన'తో పవన్‌కళ్యాణ్ మనస్థాపం...
- తెలంగాణలో ఎలాగైనా పట్టునిలుపుకోవాలనే ఆలోచన
- జనసేన నేతలు, కేడర్‌లో సరికొత్త ఉత్సాహం

2వ పేజీలో..

# పాతికేళ్ల వృద్ధులు..

- యువతలో పెరుగుతున్న వెన్నునొప్పి సమస్యలు
- వైద్యవర్గాల ఆశ్చర్యాందోళన....
- గంటల తరబడి డెస్క్ జాబ్‌ల ఫలితం..

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** ఒకప్పుడు కేవలం నడివయస్కుల్లోనో లేదా వృద్ధుల్లోనో మాత్రమే కనిపించే తీవ్రమైన వెన్నునొప్పి, వెన్నుపూస సమస్యలు ఇప్పుడు భాగ్యనగర యువతను, ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నవారిని ముంచెత్తుతున్నాయి. కూర్చునే సరైన పద్ధతులు పాటించకపోవడం, గంటల తరబడి కంప్యూటర్ స్క్రీన్లకు అతుక్కుపోవడం వంటి కారణాల వల్ల యువతలో డిస్క్ బల్జ్ (వెన్నుపూసల మధ్య ఉండే డిస్క్ వాపు లేదా పక్కకు జరగడం) కేసులు ప్రమాదకరంగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం ఈ వ్యాధి బారిన పడుతున్న రోగుల సగటు వయస్సు 25 నుంచి 27 ఏళ్లకు పడిపోయిందని, చివరికి 17 నుంచి 18 ఏళ్ల టీనేజర్లు కూడా ఈ సమస్యతో ఆసుపత్రుల పాలవుతున్నారని నగర వైద్య నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్‌లోని (మిగతా 2లో...)

# ఇన్‌స్టాలో ఫేక్ ఐడీలతో యువతులకు వల

- ఇద్దరి నుంచి రూ.12 లక్షలు కొట్టేసిన యువకుడు
- పెద్దపెద్ద ఉద్యోగాలు చేస్తున్నానని మాయమాటలు
- పెళ్లి చేసుకుంటానని చెప్పడంతో నమ్మిన యువతులు

**పీపుల్స్‌డైరీ–వెబ్‌డెస్క్ :** సోషల్ మీడియాలో తెలియని వాళ్ల నుంచి ఫ్రెండ్ రిక్వెస్ట్ లు వస్తే వాటిని యాక్సెప్ట్ చేయవద్దని ఎన్నిసార్లు చెప్పినా కొంతమంది మాత్రం వినడం లేదు. దీంతో అనవసర విషయాల్లో వేలు పెట్టి.. మోసపోతు న్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో తెలియని వ్యక్తి నుంచి వచ్చిన ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు ఇద్దరు యువతులను ఆర్థికంగా మోసపోయేలా చేశాయి. ఓ వ్యక్తి.. ఫేక్ అకౌంట్‌తో వారికి ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు పంపించి.. వారి వద్ద నుంచి భారీగా డబ్బులు, నగలు కాజేయగా.. మోసపోయామని గ్రహించి.. వారు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన బయటికి వచ్చింది. వారిద్దరి నుంచి రూ.12 లక్షలు మోసం చేసినట్లు తెలిపారు.

మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ఒక యువతికి సంవత్సరం క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో Ritwik Reddy అనే ఐడీ నుంచి ఫాలో రిక్వెస్ట్ వచ్చింది. (మిగతా 2లో)

# తెలంగాణవైపు పవనాలు..

- రాష్ట్రంలో బలం పెంచుకునేందుకు తహతహ
- 'ఆ ఘటన'తో పవన్‌కళ్యాణ్ మనస్థాపం...
- తెలంగాణలో ఎలాగైనా పట్టునిలుకోవాలనే ఆలోచన
- జనసేన నేతలు, కేడర్‌లో సరికొత్త ఉత్సాహం

పీపుల్స్‌డైరీ-పొలిటికల్ బ్యూరో : తెలంగాణలో కూడా పవన్‌కళ్యాణ్ బలపడాలని బలంగా నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. ఇటీవల జరిగిన కొన్ని ఘటనలు పవన్‌కళ్యాణ్‌ను మనస్థాపానికి గురిచేయడంతో తాను తెలంగాణలో ఎందుకు బలంగా ఉండకూడదన్న నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. తెలంగాణలో పోటీ చేస్తామని ప్రకటించిన పవన్ కళ్యాణ్.. ఆ దిశగా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే ఇప్పటికే హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం ఉండగా.. తాజాగా మరో కొత్త పార్టీ ఆఫీస్‌ను ప్రారంభించారు. తెలంగాణలో జనసేనను బలోపేతం చేయడంలో భాగంగా మణికొండలో నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇక రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో జనసేన బరిలో ఉంటామని ప్రకటించిన పవన్.. ఆ దిశగా కసరత్తు మొదలుపెట్టినట్టు అవగతమవుతోంది.

ఆంధ్రప్రదేశ్‌లో జనసేన పార్టీ అధికార కూటమిలో భాగం కాగా.. ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రి పదవిలో ఉన్నారు. ఈ క్రమంలోనే ఇటీవలి కాలంలో తెలంగాణలో జనసేన పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో జనసేన పార్టీ సభ నిర్వహణకు పోలీసులు, హైకోర్టు అనుమతులు ఇవ్వకపోవడం.. అధికార కాంగ్రెస్ నేతలు తీవ్ర విమర్శలు చేయడంతో.. వాటన్నింటికీ సమాధానంగా.. తెలంగాణలో జనసేన పార్టీ ఉంటుందని తేల్చి చెప్పిన పవన్ కళ్యాణ్.. ఏ పార్టీ కలిసి వచ్చినా, రాకపోయినా.. ఒంటరిగానైనా బరిలోకి



దిగుతామని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

ఈ క్రమంలోనే తెలంగాణలోనూ జనసేన పార్టీకి క్షేత్రస్థాయిలో బలం పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే తెలంగాణపై జనసేన పార్టీ ఫుల్ ఫోకస్ పెట్టింది. ఇటీవలి కాలంలో పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టడం, ఆ తర్వాత ఢిల్లీలో జరిగిన సేన ప్రస్థానం కార్యక్రమంలో తెలంగాణ గురించి ప్రస్తావించడం.. హనుమకొండలో తన అభిమాని నిరంజన్‌ను కలవడం వంటి వరుస సంఘటనలతో.. పవన్ తెలంగాణపై దృష్టి పెట్టినట్లు స్పష్టంగా అర్థం అవుతోంది. దీంతో తెలంగాణ జనసేన నేతల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది.

ఇందులో భాగంగానే రాష్ట్రంలో జనసేన పార్టీని విస్తరించడంలో భాగంగా హైదరాబాద్ మణికొండలో కొత్తగా నిర్మించిన జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయాన్ని పవన్ కళ్యాణ్ పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభించారు.. రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో పోటీ చేయడమే లక్ష్యంగా జనసేన పార్టీని బలోపేతం చేయడంతోపాటు.. పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం ఈ కొత్త ఆఫీసును ప్రారంభించనున్నట్లు జనసేన వర్గాలు చెబుతున్నాయి.

తెలంగాణలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు తానే స్వయంగా రంగంలోకి దిగుతానని ఇప్పటికే పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే కొత్త ఆఫీస్ ప్రారంభోత్సవం సందర్భంగా పవన్ కళ్యాణ్ ఏం మాట్లాడనున్నారు అనేది ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఇక ఇప్పటికే పవన్ కళ్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలు, ఆయన పర్యటనలపై తెలంగాణ కాంగ్రెస్ నేతలు తీవ్ర విమర్శలు గుప్పిస్తుండగా.. తాజాగా జనసేన పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవం గురించి ఎలా స్పందిస్తారోననే ఉత్కంఠ నెలకొంది.

# పాతికేళ్ల వృద్ధులు...

(మొదటి పేజీ తరువాయి)

ప్రముఖ ప్రభుత్వ ఆసుపత్రులైన ఉస్మానియా జనరల్ హాస్పిటల్ (ఓజీహెచ్), గాంధీ ఆసుపత్రులకు ప్రతి వారం సగటున 6 నుంచి 7 కొత్త కేసులు వస్తుండగా.. కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటోంది.

మారిన జీవనశైలితో పాటు జిమ్‌లలో సరైన అవగాహన లేకుండా భారీ బరువులు ఎత్తడం కూడా ఈ సమస్యకు ప్రధాన కారణం అవుతోందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇటీవల ఉస్మానియా ఆసుపత్రికి వచ్చిన ఒక కేసే దీనికి నిదర్శనం అని వివరించారు. ముఖ్యంగా 20 ఏళ్ల చివరలో ఉన్న ఒక యువకుడు జిమ్‌లో హెవీ వెయిట్‌లిఫ్టింగ్ చేసిన తర్వాత తీవ్రమైన నడుము నొప్పితో ఆసుపత్రిలో చేరాడు. ఆ తర్వాత కాళ్లు కూడా బలహీనపడ్డాయి. ఉస్మానియా న్యూరాలజిస్ట్ డాక్టర్ హేమంత్ కలకుంట్ల దీనిపై మాట్లాడుతూ.. "పరీక్షల్లో అతనికి 'డిస్క్ ఎంబోలైజేషన్' జరిగినట్లు తేలింది. దీనివల్ల వెన్నుపాముకు రక్తప్రసరణ నిలిచిపోయింది. ఇది చాలా అరుదైన సమస్య అయినప్పటికీ, దీని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. వెన్నుపాము పనితీరు దెబ్బతిని స్పర్శ కోల్పోవడం, చివరికి పక్షవాతం వచ్చే ప్రమాదం కూడా ఉంది" అని హెచ్చరించారు.

"గతంలో ఇంత చిన్న వయస్సు వారిలో ఇలాంటి వెన్ను సమస్యలను మేము ఎప్పుడూ చూడలేదు. దీర్ఘకాలం కూర్చోవడం, పోషకాహార లోపం దీనికి ప్రధాన కారణాలు. ఊబకాయం, విటమిన్ లోపాలు, వంశపారంపర్యం, స్పోర్ట్స్ ఇంజూరీలు, ఎక్కువ దూరం ద్విచక్ర వాహనాలు నడిపేవారు, శారీరక శ్రమ ఎక్కువగా చేసే కార్మికుల్లో ఈ ముప్పు ఎక్కువ" అని వైద్యులు వివరిస్తున్నారు.

# ఇన్‌స్టాలో ఫేక్ ఐడీలతో యువతులకు వల

(మొదటి పేజీ తరువాయి)

దాన్ని ఆమె యాక్సెప్ట్ చేయగా.. క్రమంగా వారి మధ్య పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలోనే ఆమెను ప్రేమిస్తున్నానని, పెళ్లి కూడా చేసుకుంటానని అతడు నమ్మించాడు. ఈ నేపథ్యంలోనే తాను ఐపీఎస్ ట్రైనింగ్ కోసం ఛత్తీస్‌గడ్ వెళ్తున్నానని స్వాతికి చెప్పాడు. ఐపీఎస్ ట్రైనింగ్ పూర్తి అయిన తర్వాత పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. అత్యవసరంగా డబ్బుకావాలని చెప్పి రూ.5లక్షలు దోచేశాడు.

అలాగే టేక్మాల్ మండలం ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన 17 ఏళ్ల మరో యువతి కూడా ఇన్‌స్టాగ్రామ్‌లో ాఫ్ట్రష్ఆ =వసఎవ అనే పేరుతో నకిలీ ఐడీ నుంచి ఆమెకు రిక్వెస్ట్ వచ్చింది. తాను ఎంబీబీఎస్ స్టూడెంట్ అని పరిచయం చేసుకున్న ఆ కేటుగాడు.. ఆమెకు డైమండ్ రింగ్ పంపిస్తున్నానని నమ్మించాడు. అయితే.. దాని కోసం టాక్స్ కట్టాలని పేర్కొన్నాడు. తన ఫ్రెండ్ దుర్గేశ్ వస్తాడని చెప్పి.. ఆమె వద్ద కూడా రూ.7 లక్షల నగదుతోపాటు.. ఒక తులం గోల్డ్ రింగ్ దుర్గేశ్ వసూలు చేశాడు.

ఈ రెండు ఘటనల్లో ఉప్పరి దుర్గేశ్ కీలక పాత్ర పోషించినట్లు తేలింది. ఉప్పరి దుర్గేశే.. ఇన్‌స్టాగ్రామ్‌లో ఫేక్ ఐడీలు క్రియేట్ చేసి.. మోసాలు చేసినట్లు వెల్లడైంది. తాను పెద్ద పెద్ద ఉద్యోగాలు చేస్తున్నట్లుగా యువతులను నమ్మించి.. వారిని పెళ్లి చేసుకుంటానని చెప్పి.. ఇద్దరు యువతులను మోసం చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. బాధితుల ఫిర్యాదులతో కేసు నమోదు చేసుకున్న టేక్మాల్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# 22న కోర్టుకు హాజరుకావాలి



(మొదటి పేజీ తరువాయి)

ఇందులో అత్యంత కీలకమైన పరిణామంగా సినీ హీరో అల్లు అర్జున్‌ను 11వ నిందితుడిగా పోలీసులు ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. ఇక ఈ కేసులో మొదటి నిందితుడు (ఏ1) నుండి పదో నిందితుడు (ఏ10) వరకు సంధ్య థియేటర్ యాజమాన్యానికి చెందిన అధికారులు, నిర్వాహకులు ఉన్నారు. థియేటర్ వద్ద సరైన రక్షణ చర్యలు, ముందస్తు ప్రణాళికలు లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తమ దర్యాప్తులో తేల్చారు.

**అసలేం జరిగిందంటే..?**

గతేడాది 2024 డిసెంబర్ 4వ తేదీన ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద పుష్ప-2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా భారీ ఎత్తున ప్రమోషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకకు హీరో అల్లు అర్జున్ వస్తున్నారనే సమాచారంతో వేలాది మంది అభిమానులు ఒక్కసారిగా థియేటర్ వద్దకు దూసుకొచ్చారు. నియంత్రించలేని జనం కారణంగా అక్కడ తీవ్రమైన తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ దురదృష్టకర ఘటనలో సినిమా చూడటానికి వచ్చిన రేవతి అనే మహిళ ఊపిరాడక ప్రాణాలు కోల్పోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన నగరంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రమోషన్ల పేరిట కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా భారీగా జనాలను రప్పించడమే ఈ ప్రాణ నష్టానికి కారణమంటూ పోలీసులకు ఫిర్యాదులు అందాయి.

**వ్యక్తిగత హాజరు తర్వాతే ట్రయల్..!**

పోలీసులు దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను పరిశీలించిన నాంపల్లి కోర్టు.. కేసు విచారణను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా మొత్తం 23 మంది నిందితులలో ఇప్పటి వరకు అల్లు అర్జున్‌తో కలుపుకుని 19 మందికి కోర్టు అధికారికంగా సమన్లు జారీ చేసింది. మిగిలిన వారికీ త్వరలోనే నోటీసులు వెళ్లనున్నాయి. నోటీసులు అందుకున్న నిందితులందరూ సోమవారం నాడు న్యాయస్థానం ముందు స్వయంగా హాజరు కావాల్సి ఉంటుంది. నిందితులందరి వ్యక్తిగత హాజరు ప్రక్రియ పూర్తయిన తర్వాతే.. ఈ సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసు యొక్క ప్రధాన ట్రయల్ అధికారికంగా ప్రారంభం కానుందని కోర్టు వర్గాలు వెల్లడించాయి. సోమవారం నాడు అల్లు అర్జున్ కోర్టుకు హాజరవుతారా లేదా అన్నదానిపై ప్రస్తుతం తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# 'మూసీ రివర్ ఫ్రంట్'పై కీలక అడుగు

(మొదటి పేజీ తరువాయి)

బాపూ ఘాట్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టును చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించగా.. తాజాగా దానికి కేంద్ర రక్షణ శాఖ నుంచి అనుమతి మంజూరు అయ్యాయి. మూసీ ప్రాజెక్టుకు 83 ఎకరాల రక్షణ శాఖ భూముల్లో ఆమోదం కల్పించింది. గోల్కొండ ఆర్టిలరీ పరిధిలో ఉన్న రూ.533 కోట్ల విలువైన భూములను బదలాయించేందుకు అనుమతులు ఇచ్చింది.

ఈ నేపథ్యంలోనే తాజాగా ట్వీట్ చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం.. హైదరాబాద్‌లోని బాపూ ఘాట్ వద్ద తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ పనులను నిర్వహించడానికి అనుమతి మంజూరు చేసినందుకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రక్షణ శాఖ, ఇండియన్ ఆర్మీకి సీఎం రేవంత్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారని పేర్కొంది.

మూసీ నది సమగ్ర పునరుజ్జీవనం, దాని తీర ప్రాంతాన్ని హైదరాబాద్ నగర ప్రజల కోసం ఒక శక్తివంతమైన పర్యావరణ, సాంస్కృతిక, ప్రజల ఆస్తిగా మార్చాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్య సాధనలో భాగంగా కేంద్రం ఇచ్చిన ఈ అనుమతి ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. రక్షణ శాఖ, భారత సైన్యం అందించిన సహకారం, మద్దతుకు తాము కృతజ్ఞులమై ఉన్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# అదిగో... ఇదిగో...

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ అంతటా విస్తారంగా వర్షాలు కురుస్తాయని న్యూఢిల్లీ వాతావరణ కేంద్రం పేర్కొంది. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు రుతుపవనాల పురోగతికి పూర్తిగా అనుకూలంగా మారాయని శాస్త్రవేత్తలు వెల్లడించారు. దీనివల్ల రాబోయే నాలుగు నుంచి ఐదు రోజుల్లో రాష్ట్రంలోని మిగిలిన అన్ని ప్రాంతాలకూ రుతుపవనాలు వేగంగా విస్తరించనున్నాయని చెప్పారు. ప్రస్తుతం రుతుపవనాల ఉత్తర సరిహద్దు రేఖ హైదరాబాద్, భద్రాచలం పరిసర ప్రాంతాల్లోనే నిలిచిపోగా.. రానున్న రోజుల్లో ఈ వాతావరణ మార్పుల్లో స్పష్టమైన పురోగతి కనిపించనుంది.

**జూన్ 21 నుంచి విస్తారంగా వర్షాలు.. పడిపోనున్న ఉష్ణోగ్రతలు!**

వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. జూన్ 21వ తేదీ ఆదివారం రోజు నుంచి రాష్ట్ర వాతావరణంలో ఒక కీలకమైన మలుపు రానుంది. ప్రస్తుతం అక్కడక్కడా కురుస్తున్న చెదురుమొదురు వర్షాలు.. జూన్ 21వ తేదీ నాటికి తెలంగాణలోని పలు రీజియన్లలో 'విస్తారమైన' వర్షాలుగా మారనున్నాయి. ఇక జూన్ 23 నాటికి రుతుపవనాలు రాష్ట్రంపై పూర్తి పట్టు సాధించి, గత కొన్ని వారాలుగా వేధిస్తున్న ఉక్కపోత, ఎండల తీవ్రత నుండి ప్రజలకు పూర్తిగా ఉపశమనం కలిగిస్తాయి. మరోవైపు ఈ రుతుపవనాల పునరాగమనానికి తోడుగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు కూడా క్రమంగా తగ్గనున్నాయి.

**రాబోయే రోజుల్లో ఇలా ఉండబోతున్న వాతావరణం..!**

జూన్ 17వ తేదీ నుంచి జూన్ 20వ తేదీ వరకు తెలంగాణలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా మాత్రమే మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. కానీ జూన్ 21వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం పూర్తిగా మారిపోయి, అన్ని ప్రాంతాలలో విస్తారంగా, ముమ్మరంగా వర్షాలు కురుస్తాయి. అంతేకాకుండా రాబోయే 24 గంటల్లో రాష్ట్రంలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన పిడుగులు పడే అవకాశం ఉంది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో (కొన్నిసార్లు 60 కిమీ వేగంతో) బలమైన ఈదురు గాలులు వీచే ప్రమాదం ఉందని, ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది.

తెలంగాణతో పాటు ఒడిశా, జార్ఖండ్, బీహార్, ఛత్తీస్‌గఢ్‌లోని కొన్ని ప్రాంతాల్లో కూడా జూన్ 23 నాటికి రుతుపవనాలు మరింత ముందుకు సాగుతాయని ఐఎండీ నివేదిక పేర్కొంది. ఏదేమైనా ఈ తాజా వానల ముందస్తు సమాచారం ఖరీఫ్ సాగు పనులకు సిద్ధమవుతున్న రైతుల్లో కొత్త ఆశలు చిగురింపజేస్తోంది.

# ఊపిరి పీల్చుకుంటున్న ప్రపంచ మార్కెట్లు

(మొదటి పేజీ తరువాయి)

ట్రేడింగ్‌లో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 54 సెంట్లు తగ్గి 78.31 డాలర్లకు చేరింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ ధర 46 సెంట్లు పడిపోయి 76.41 డాలర్‌కు చేరింది.

గల్ఫ్ యుద్ధం కారణంగా ఇప్పటి వరకు నిలిచిపోయి 8.5 కోట్లకు పైగా బ్యారెళ్ల చమురు మళ్లీ మార్కెట్‌లోకి వచ్చే అవకాశం ఉంది. ఇరాన్ చమురుపై అమెరికా పూర్తిగా ఆంక్షలు సడలిస్తే అదనపు సరఫరా కూడా అందుబాటులోకి రానుంది. నౌకరల రవాణా నిరంతరంగా కొనసాగితే ఈ ధరలు మరింత తగ్గే అవకాశాలు ఉన్నాయి.

శాంతి ఒప్పందంపై సంతకాలు పూర్తయిన వెంటనే అమెరికా చమురు మంత్రి బాసిమ్ మహ్మద్ మాట్లాడుతూ దేశంలోని చమురు క్షేత్రాలు మళ్లీ ఉత్పత్తికి సిద్ధంగా ఉన్నాయని ప్రకటన చేశారు. పరిస్థితులు కొద్ది కొద్దిగా మెరుగు పడే కొద్దీ పాత ఉత్పత్తి స్థాయిలకు చేరుకుంటామని ఆయన వెల్లడించారు.

లెబనాన్, హెజ్బొల్లాతో పాటు మిడిల్ ఈస్ట్‌లో కాల్పుల విరమణ చేపట్టాలని ట్రంప్ ప్రకటించినా.. లెబనాన్ దక్షిణ భాగంలో సైనిక చర్యలు కొనసాగుతాయని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహూ చెప్పడంతో కొత్త ఆందోళనలు మొదలయ్యాయి. దాంతో హార్మూజ్‌లో నౌకల ప్రయాణానికి యజమానులు కొంత ఆలోచనలో పడ్డారు.

# కరీంనగర్ జిల్లాలో ప్రజా పాలన జయకేతనం

- జిల్లాలో ప్రజా పాలన విజయవంతం
- ప్రజల జీవితాల్లో గణనీయ మార్పు..
- ప్రజా ప్రతినిధులు అధికారుల సమన్వయంతో సక్సెస్ ఫుల్
- 99 రోజులు.. 10 ప్రధాన అంశాలు.. ప్రజల భాగస్వామ్యంతో సమగ్ర అభివృద్ధి
- గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు... విజయవంతమైన కార్యాచరణ





పీపుల్స్‌డైరీ-కరీంనగర్ : 99 రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కరీంనగర్ జిల్లాలో చారిత్రాత్మకంగా నిలిచింది. ప్రజల జీవితాల్లో పెను మార్పులను తీసుకొచ్చింది. గ్రామ గ్రామాన వార్డు మెంబర్ నుంచి మంత్రుల వరకు.. మరోపక్క పంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లా కలెక్టర్ వరకు.. అందర్నీ భాగస్వామ్యం చేసింది ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక. ఇంతకు మునుపెన్నడూ జరగని విధంగా ఈ కార్యక్రమం 99 రోజులపాటు నిరాటకంగా జరగడం విశేషం. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ అయ్యేలా చేసింది. జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో కరీంనగర్ జిల్లాలో విజయవంతంగా ఈ కార్యక్రమం ముగిసింది. 10 ప్రధాన అంశాలపై షెడ్యూల్ వారీగా నిర్వహించి పాలన ప్రజలకు మరింత చేరువైంది. కరీంనగర్ జిల్లాలో మార్చి 6 నుంచి జూన్ 12, 2026 వరకు అమలైన ఈ కార్యక్రమం గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో అద్భుతంగా జరిగింది.

తద్వారా కరీంనగర్ జిల్లా ప్రగతి ప్రధాన నిలిచేందుకు దోహదపడింది. కరీంనగర్, మానకొండూరు, చొప్పదండి, హుజురాబాద్ నియోజకవర్గాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముందు ఉంచింది. కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలిచింది. మంత్రుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ప్రజల సహకారంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక దిగ్విజయంగా పూర్తయింది. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, మేయర్ కొలగాని శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పలువురు ప్రజా ప్రతినిధులు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించారు.

**పరిశుభ్రత.. ఫైళ్ల పరిష్కారంలో ప్రధాన పాత్ర.**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మొట్టమొదటి అంశం ఫైళ్ళ పరిష్కారం పరిశుభ్రత కార్యక్రమం. జిల్లాలోని 318 గ్రామపంచాయతీలు కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు హుజురాబాద్ జమ్మికుంట చొప్పదండి మున్సిపాలిటీల్లో పెద్ద ఎత్తున పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, మార్కెట్లు, హాస్టళ్లు, శ్మశానవాటికలు, బస్టాండ్లలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. పరిశుభ్రతకు నోచుకోని ఆయా కేంద్రాలు ప్రస్తుతం శోభాయమానంగా తయారయ్యాయి. ప్రభుత్వం చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమం మంచి ఫలితాలను ఇచ్చింది.

ప్రభుత్వ కార్యాలయాల్లో పాత సామగ్రిని తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టారు. అదేవిధంగా ఫైళ్ల పరిష్కారానికి ప్రధానంగా కృషి చేశారు. జనన--మరణ ధ్రువపత్రాలు, వ్యాపార లైసెన్సులు, మ్యుటేషన్లు, లేఅవుట్ అనుమతులు, ఈ-ఆఫీస్ ఫైళ్లతో కలిపి మొత్తం 4,290 ఫైళ్లను జిల్లాలో పరిష్కరించారు. భూభారతి కింద అందిన 239 దరఖాస్తులను పరిష్కారానికి అధికారులు ఉన్నతాధికారులకు పంపించారు. ఇంటి వద్దే చెత్త వర్గీకరణ, హోం కంపోస్టింగ్, ప్లాస్టిక్ నిషేధం, ఈ-వేస్ట్ సేకరణ, ఫాగింగ్, బ్లీచింగ్, డ్రైనేజీల పూడికతీత కార్యక్రమాలు చేపట్టారు.

ఇంకా ఇవేకాక... రోడ్డు ప్రమాదాల నియంత్రణ, అన్నదాతకు అండగా నిలిచేలా కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి, వైద్యా ఆరోగ్య రంగం, విద్యారంగం, నిరుద్యోగులకు ఉపాధి కల్పన లక్ష్యంగా కార్యక్రమాలు ముందుకు సాగాయి.

**రాష్ట్రానికే దిక్సూచి.. కరీంనగర్ జిల్లా**

99 రోజుల కార్యక్రమం ప్రజల ఆకాంక్షలను ఫలితాలుగా మలిచిన సమగ్ర అభివృద్ధి యజ్ఞం. ప్రభుత్వ దృఢ సంకల్పం, జిల్లా యంత్రాంగం సమర్థ నిర్వహణ, ప్రజాప్రతినిధుల చొరవ, ప్రజల చురుకైన భాగస్వామ్యం కలిసొచ్చినప్పుడు మార్పు ఎంత వేగంగా సాధ్యమవుతుందో కరీంనగర్ జిల్లా ఆచరణలో చాటిచెప్పింది. రైతుకు అండగా, మహిళకు ఆత్మవిశ్వాసంగా, యువతకు అవకాశాల వేదికగా, విద్యార్థులకు ఆశల పునాదిగా, గ్రామాలకు పరిశుభ్రతగా, సమాజానికి చైతన్య స్ఫూర్తిగా ఈ ప్రణాళిక ప్రతి రంగంలో స్పష్టమైన ప్రభావాన్ని చూపించింది.

పాలన కార్యాలయాల గోడలకే పరిమితం కాకుండా ప్రజల గడపకు చేరినప్పుడు, సంక్షేమ పథకాలు కేవలం గణాంకాలుగా కాకుండా కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపినప్పుడు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రచారంగా కాకుండా ప్రజల అనుభవాలుగా మారినప్పుడు కలిగే సానుకూల మార్పులకు ఈ 99 రోజుల ప్రగతి ప్రణాళిక ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచింది.

కాలవ్యవధి 99 రోజులే అయినప్పటికీ... ఈ ప్రగతి ప్రస్థానం ప్రభావం మాత్రం దీర్ఘకాలం నిలిచేలా ఉంది. ప్రజల భాగస్వామ్యంతో పాలనను మరింత చేరువ చేసిన కరీంనగర్ జిల్లా, సమగ్ర అభివృద్ధికి కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ తెలంగాణకు ఆదర్శంగా అవతరించింది. అందుకే ఈ 99 రోజుల ప్రగతి కేవలం ఒక కార్యక్రమం విజయకేతనం కాదు; ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్న పాలనకు ప్రతీకగా, కరీంనగర్ జిల్లాకు దక్కిన సరికొత్త గుర్తింపుగా చరిత్రలో నిలిచిపోనుంది.

పీపుల్స్ డైరీ
వరంగల్
శనివారం, 20 జూన్ 2026
సంపుటి : 18, సంచిక : 107


# గోరక్షణే ధ్యేయం ఏటూరునాగరంలో ఘనంగా 'గోపాల గోశాల' ప్రారంభం

- కొబ్బరికాయ కొట్టి గోశాలను ప్రారంభించిన సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు
- గోమాత సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు



**ఏటూరు నాగారం జూన్ 19 (పీపుల్స్ డైరీ) :** గోరక్షణ మరియు గోసేవకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, గోమాతలను సంరక్షించుకోవడం మన అందరి బాధ్యత అని ఏటూరునాగరం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు పిలుపునిచ్చారు. స్థానిక గ్రామపంచాయతీ పరిధిలో పాత ఫారెస్ట్ గెస్ట్ హౌస్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన గోపాల గోశాలను సర్పంచ్ శ్రీలత లక్ష్మణ్ బాబు శుక్రవారం సాంప్రదాయ బద్ధంగా కొబ్బరికాయ కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మూగజీవాలైన గోవుల సంరక్షణ కోసం, వాటికి సురక్షితమైన ఆశ్రయం కల్పించాలనే సత్సంకల్పంతో ఈ గోశాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలందరి సహకారం, భాగస్వామ్యంతో ఈ గోశాలను మరింత ముందుకు తీసుకెళ్లి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. గోరక్షణ కోసం స్థానికులు, భక్తులు పెద్ద ఎత్తున మద్దతుగా నిలవాలని కోరారు. బిసర్పంచ్ గారు ఇచ్చిన ఈ తక్షణ పిలుపునకు స్పందించి, ప్రముఖ దాత తాడూరి రఘు మరియు తుమ్మ మల్లారెడ్డి గోశాల ప్రారంభోత్సవం రోజే గోవుల గ్రాసం (గడ్డి) ఖర్చుల నిమిత్తం రూ 1.000లు ఇద్దరు కలిసి 2.000 రూపాయల ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ దంపతుల సమక్షంలో విరాళంగా అందజేశారు. ఈ విశేష కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జనార్ధన్, స్థానిక గ్రామ పెద్దలు కాకులమర్రి ప్రదీప్ రావు, ఉప సర్పంచ్ ఎల్లయ్య, తాడూరి రఘు, వలి బాబా, బాబా, చంద్రబాబు, జాడి బోజరావు, కొండాయి చిన్ని, గండేపల్లి నరసయ్య, ముస్తఫా, మరియు స్థానిక వార్డు సభ్యులు, గ్రామ ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వైద్య అధికారి మధుసూదన్..



**భూపాలపల్లి జూన్ 19 పీపుల్స్ డైరీ :** డెంగ్యూ మలేరియా లాంటి వాటిని నియంత్రించే వరకు సమిష్టిగా అధికారులు సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ పేర్కొన్నారు ,గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ కలెక్టరేట్ ఐడిఓసి కార్యాలయంలోని మీటింగ్ హాల్లో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లాలో డెంగ్యూ మలేరియా ఫైలేరియా వ్యాధులను నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు ,ముఖ్యంగా దోమల నివారణ కు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని మునిసిపల్ సిబ్బందితో సమన్వయం చేసుకొని పరిసరాల పరిశుభ్రత, నిల్వ నీటి తొలగింపు ,యాంటీ లార్వా చర్యలు, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే పాటించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం కొనసాగుతున్న స్టాఫ్ డయేరియా క్యాంపెయిన్ ను మరింత సమర్థవంతంగా అమలు చేసి ప్రతి ఇంటికి ఓఆర్ఎస్, జింక్ టాబ్లెట్లు వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు .ఈ నెల 28 ,29 ,30 తేదీలలో నిర్వహించుచున్న పల్స్ పోలియో ప్రోగ్రామ్ను విజయవంతం చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ,ఒక్క చిన్నారి పోలియో చుక్కలు మిస్ కాకుండా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జూలై 13న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమానికి సంబంధించి పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలలో సమన్వయం చేసుకొని అర్హులైన పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు అందించేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు మాత శిశు ఆరోగ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని గర్భిణీల ఎర్లీ రిజిస్ట్రేషన్, కనీసం నాలుగు ఏ ఎన్ సి చెకప్స్ హైరిస్ ప్రెగ్నెన్సీ లను ముందుగానే గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావే ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగరాణి, మెడికల్ ఆఫీసర్లు ,ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్, సూపర్వైజర్లు,ఏ ఎన్ ఎం లు,డి ఈ ఓ లు పాల్గొన్నారు.

# నీట్ 2026 ప్రవేశ పరీక్షల సందర్భంగా సెక్షన్ 163 అమలు



- పటిష్ట భద్రతా ఏర్పాట్లు-జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,

**భూపాలపల్లి జూన్ 19 పీపుల్స్ డైరీ :** భూపాలపల్లి జిల్లాలో ఈ నెల 21వ తేదీన నిర్వహించబడనున్న నీట్ (ఖ+)-- 2026 ప్రవేశ పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద శాంతి భద్రతలు కాపాడేందుకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (భారతీయ నాగరిక సురక్షా సంహిత--2023) అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఒక ప్రకటనలో తెలిపారు.పరీక్ష రోజు మధ్యాహ్నం 12:00 గంటల నుండి సాయంత్రం 7:00 గంటల వరకు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా నిలవడం నిషేధం సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదు మైకులు, డీజేలు వినియోగించడం పూర్తిగా నిషేధం పరీక్ష సమయంలో ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలి విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచీలు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని సూచించారు

### భద్రతా ఏర్పాట్లు:

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 2 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి.గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్. భూపాలపల్లి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్. భూపాలపల్లి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పోలీస్ పెట్రోలింగ్ బృందాల నియామకం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా బృందాల ఏర్పాటు

### ప్రజలకు సూచనలు:

పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు, సంఘాల నాయకులు, తల్లిదండ్రులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ, విజ్ఞప్తి చేశారు. నిబంధనలు అతిక్రమించిన పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన పనుల్లో పురోగతి కనిపించాలి




**ఏటూరు నాగారం జూన్ 19 (పీపుల్స్ డైరీ) :** సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరాలి పార్లమెంట్ సభ్యులు, దిశా కమిటీ చైర్మన్ పోరిక బలరాం నాయక్ దిశ, ములుగు జిల్లా ప్రతినిధి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతి కనిపించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందజేయాలని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు, దిశా కమిటీ చైర్మన్ పోరిక బలరాం నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం ఎంపీ పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన జరుగగా సమావేశంలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు రాధాబాయి, కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు, జిల్లా పోలీసు అధికారి సుధీర్ రామ్నాద్ కేకన్, అటవీ శాఖ జిల్లా అధికారి వికాస్ మీనా, దిశా కమిటీ సభ్యులు పూర్ణచందర్, అదనపు కలెక్టర్ సంపత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని శాఖల వారీగా సమగ్రంగా సమీక్షించి, పనుల అమలులో ఎటువంటి జాప్యం లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో ఎంఆర్ఐ స్కాన్ ఏర్పాటు కోసం తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని, మెడికల్ కళాశాల విద్యార్థులతో గిరిజన ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. సమగ్ర శిక్ష కార్యక్రమం, మధ్యాహ్న భోజన పథకం అమలును మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, ఏజెన్సీ ప్రాంతాలలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మూడు నెలలకు ఒకసారి దిశా సమావేశం నిర్వహిస్తూ అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా సమీక్ష కొనసాగిస్తామని వివరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రవికుమార్, ములుగు మున్సిపాలిటీ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కారేపల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ విస్తృత పర్యటన

### పలు కుటుంబాలకు పరామర్శ



**సింగరేణి (కారేపల్లి) జూన్ 19 (పీపుల్స్ డైరీ) :** సింగరేణి:మండలంలో వైరా మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన మండల నాయకులు భూక్య రాంకిషోర్ అన్న భూక్య కిషన్ 11వ వార్డు మెంబర్ కుమారుడుకి ఇటీవల కారు ప్రమాదంలో గాయాలవ్వడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అంతకు ముందు మండల కేంద్రంలోని తాటి బెల్లం టి స్టాల్ ను సందర్శించి ప్రొప్రేటర్ హట్కర్ శ్రీనునీ అభినందించారు. అనంతరం ఆల్య తండా గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దారవత్ రాంజీ తండ్రి హరిసింగ్ గురువారం మరణించడంతో కుటుంబ సభ్యులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. గుట్టకింద గుంపు మాజీ ఉపసర్పంచ్ గౌస్ పాషా ఉషా తండ్రి షేక్ సైదా అనారోగ్యంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మండల నాయకులు అజ్మీర వీరన్న, వాంకుడొత్ నరేష్, ఏన్కూరు మండల మాజీ అధ్యక్షుడు బాణోత్ సురేష్, నాయకులు గుగులోత్ హారు, బాణోత్ కోటి, వాంకుడొత్ కరణ్ సింగ్, వాంకుడొత్ సతీష్, గుగులోత్ సురేష్, జాల సాంబ, 8వ వార్డు సభ్యులు గుగులోత్ నాగేశ్వరరావు, దస్తగిరి, మన్సూర్, ఖలీల్, సర్వర్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల్లో తనిఖీలు



**భూపాలపల్లి జూన్ 19 పీపుల్స్ డైరీ :** జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో బుధవారం గురువారం శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు కలెక్టర్ రాహుల్ శర్మ, ఆదేశాలతో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ ,డాక్టర్ శ్రీదేవి ,డాక్టర్ దేవేందర్, డెమో శ్రీదేవి తనిఖీలు చేపట్టారు కిరణ్ హాస్పిటల్, యోదా హాస్పిటల్, మేద హాస్పిటల్ ,స్మార్ట్ కేర్ ,శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్, ప్రధాన్ హాస్పిటల్, తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా హాస్పటల్ వారు ఫైర్ ,పొల్యూషన్ బయోమెడికల్ వేస్ట్ ,సర్టిఫికెట్ ధరల పట్టిక మొదలగునవి తనిఖీ చేశారు జిల్లా వైద్య అధికారి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ జిల్లాలో 44 ఆసుపత్రులు రిజిస్టర్ అయి ఉన్నాయి అని తెలిపారు అన్ని ఆసుపత్రులు విధిగా తనిఖీలు నిర్వహిస్తామని తెలియజేశారు .

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**వీణవంక జూన్ 18( పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి, పండ్లు స్వీట్స్ పంపిణీ చేసారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశంలో భారత్ జోడో యాత్ర పేరిట కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్రలు చేసి దేశ ప్రజల ఆశీస్సులు పొంది కాంగ్రెస్ పార్టీకి గుర్తింపు తీసుకొచ్చిన నాయకులు రాహుల్ గాంధీ త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన వారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, గంగాడి రాజిరెడ్డి నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి,అందె కుమార్, చదువు జైపాల్ రెడ్డి,జున్నుతుల మధుకర్ రెడ్డి, మసాడి చొక్కా రావు మాజీ సర్పంచ్ లు చిన్నాల ఐలయ్య, కర్ర తిరుపతి రెడ్డి, మ్యాక వీరయ్య, పుదరి మధునయ్య, పానుగంటి మధుకర్ జిల్లా కార్యదర్శిలు వావిలాల సత్యనారాయణ, కంకణాల జగదీశ్వర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ మాదాసు సునీల్, నల్ల గోని సతీష్ నాయకులు అలె మధుసూదన్, ఎల్కపల్లి లక్ష్మన్, మడ్డి అనిల్, అడిగోప్పుల సంపత్, చేపూరి రాజు కట్కూరి ఉపేందర్ రెడ్డి, మ్యాడగొని శ్రీనివాస్, ఆవాల రామకృష్ణ,గాజుల శ్రీనివాస్,బొంగోని రాజయ్య, మోటం శ్రీనివాస్, తదితరులు పాలుగోన్నారు

# కోటంచ ఆలయ ఈ ఓ గా బిల్ల శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ..



**రేగొండ జూన్ 19 పీపుల్స్ డైరీ :** రేగొండ మండలం సుప్రసిద్ధ కొడవటంచ శ్రీ లక్ష్మి నరసింహా స్వామి ఆలయ నూతన ఈ ఓ గా బిళ్ళ శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.కోటంచ ఇఓ గా పని చేసిన మహేష్ ను కాళేశ్వరం ఆలయంలో అభివృద్ధి పనుల దృష్ట్యా పర్మినెంట్ చేయగా కోటంచ ఆలయానికి దేవదాయ ధర్మాదయ శాఖ ఉత్తర్వుల మేరకు బిల్ల శ్రీనివాస్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఈ ఓ శ్రీనివాస్ కు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించరు..ఈ మేరకు ఈ ఓ మాట్లాడుతు. కోటంచ శ్రీ లక్ష్మి నరసింహా స్వామి వారి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానీ చాలా సంవత్సరాలు కోటంచ ఆలయంలోనే విధులు నిర్వహించడం జరిగిందనీ మళ్లి నరసింహా స్వామి వారికి సేవ చేసే భాగ్యం కలిగిందన్నారు..

# ఎం.ఆర్.ఐ యంత్రం ప్రారంభానికి సిద్ధం



**భూపాలపల్లి జూన్ 19 పీపుల్స్ డైరీ :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేయనున్న ఎం.ఆర్.ఐ యంత్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం పరిశీలించారు. యంత్రం ఏర్పాటు పనులు తుదిదశకు చేరుకున్నాయని, ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎం.ఆర్.ఐ యంత్రం అందుబాటులోకి రావడం వల్ల జిల్లాలోనే అధునాతన వైద్య సేవలు ప్రజలకు లభిస్తాయని తెలిపారు. ఎం ఆర్ ఐ చేసిన వ్యక్తుల పేర్లు రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎం ఆర్ ఐ వైద్య సేవలకు ఇప్పటివరకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండేదని, ఇకపై సమయానుకూలంగా, తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య పరీక్షలు చేయించుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.ఆసుపత్రిలో రోగులకు సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు అవసరమైన సిబ్బంది, సాంకేతిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా రాజేంద్రప్రసాద్, వైద్యులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్‌డైరీ
వరంగల్
శనివారం, 20 జూన్ 2026
సంపుటి : 18, సంచిక : 107


# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన హుజురాబాద్ కాంగ్రెస్ నాయకులు



**హుజురాబాద్, జూన్ 19: (పీపుల్స్ డైరీ) :** దేశ కీ నేత, యువ నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని హుజురాబాద్ మండల మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ప్రజల హక్కుల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న కృషిని కొనియాడుతూ పలువురు నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసిని గారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గౌరవ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు, మహిళా విభాగం నాయకురాళ్లు, మైనారిటీ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. రాహుల్ గాంధీ దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

# మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

**సీపీఎం జిల్లా కార్యదర్శి మెలుకూరి వాసుదేవరెడ్డి**



**హుజురాబాద్, జూన్ 19 (పీపుల్స్ డైలీ):** మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మెలుకూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయం ముందు రెండో రోజు కొనసాగుతున్న దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి కార్మికులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులు చేస్తున్న డిమాండ్లు ఎలాంటి అతిశయోక్తి కోరికలు కావని, వారి న్యాయమైన హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్‌డ్ పే కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రెండో పీఆర్సీని ప్రకటించి కనీస వేతనాన్ని రూ.26 వేలుగా నిర్ణయించాలని, కేటగిరీల వారీగా వేతనాలు అమలు చేయాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాల కేటాయింపులో ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. విధి నిర్వహణలో ఉన్న సమయంలో కార్మికులు మరణిస్తే దహన సంస్కారాల కోసం రూ.30 వేల ఆర్థిక సాయం అందించాలని, రోజుకు ఎనిమిది గంటల పని విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. శానిటేషన్, వాటర్‌వర్క్స్, ఎలక్ట్రిషియన్, డ్రైవర్లు తదితర విభాగాల్లో పనిచేసే కార్మికులకు ప్రతి సంవత్సరం రక్షణ పరికరాలు అందజేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న డ్రైవర్లు, జవాన్లకు కూడా ఇతర డ్రైవర్ల మాదిరిగానే డ్రైవర్ కేటగిరీ వేతనాలు అమలు చేయాలని కోరారు. తమ హక్కుల సాధన కోసం కార్మికులు పోరాటాలను మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఎం పార్టీ మున్సిపల్ కార్మికుల పోరాటాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అండగా నిలుస్తుందని వాసుదేవరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఎండీ అజ్జు, కార్యదర్శి బి. కుమార్, నాయకులు సలోచన, బొరగాల రాజ్‌కుమార్, సంపత్ తదితరులతో పాటు మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించాలి

- **హుస్నాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు- అయిలేని మల్లికార్జున్ రెడ్డి**



**హుస్నాబాద్, టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 19:** రైతులకు సరిపడా ఎరువులు, నాణ్యమైన విత్తనాలు అందించి వ్యవసాయ పనులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లికార్జున రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం హుస్నాబాద్ వ్యవసాయ శాఖ ఏడీఏ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ రాజుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రైతులు ఎరువుల కోసం రోజులు తరబడి ఫర్టిలైజర్ దుకాణాల చుట్టూ తిరిగిన పరిస్థితులు ఉన్నాయని, ప్రస్తుతం ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్ విధానం రైతులను మరింత అయోమయానికి గురిచేస్తోం దన్నారు. యాప్ ఎప్పుడు పనిచేస్తుందో తెలియక పోవడంతో పాటు, ప్రతి రైతు వద్ద స్మార్ట్‌ఫోన్ అందుబా టులో లేదని పేర్కొన్నారు. వెంటనే యాప్ విధానాన్ని రద్దు చేసి పాత విధానంలోనే ఎరువుల పంపిణీ చేపట్టాలని కోరారు. ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు సరిపడా నాణ్యమైన విత్తనాలు అందించాలని, నకిలీ విత్తనాలు, నకిలీ రసాయనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించకుండా బ్యాంకుల ద్వారా సకాలంలో పంట రుణాలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిత్తారి శ్రీనివాస్, అయిలేని గాల్ రెడ్డి, భూక్యా రాజు నాయక్, మంద జానకిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ కూలీలతో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



- **రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలోపేతం చేయాలి - బంక చందు**
- **హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**

**హుస్నాబాద్, టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 19 ;** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం ఎస్ గ్రామ శివారులో హుస్నాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంక చందు ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోతారశీ గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ఉపాధి హామీ కూలీల సమక్షంలో కేక్ కట్ చేసిన అనంతరం ఉపాధి హామీ కార్మికులకు స్వీట్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బంక చందు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతు ఇవ్వాలని, దేశ అభివృద్ధి కోసం రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమని అన్నారు. గతంలో వారి కుటుంబ సభ్యులు జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశానికి విశేష సేవలు అందించారని గుర్తు చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన సోనియాగాంధీ కి కృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తమ గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పోతుగంటి బాలయ్య,సర్పంచ్ మామిడి చంద్రకళ,ఉప సర్పంచ్, జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు బొమ్మగాని రాజ్ కుమార్ గౌడ్,వార్డు సభ్యులు, హుస్నాబాద్ నియోజకవర్గ స్పోర్ట్స్ ఇంచార్జ్ వెన్న రాజు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల హెల్త్ స్కీంకు విధివిధానాలు వెంటనే రూపొందించాలి

**డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. రాజిరెడ్డి.**



**జమ్మికుంట. జూన్ 19పీపుల్స్ డైరీ :** డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం (19-06-2026) కరీంనగర్ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి అధ్యక్షత వహించగా, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథి వి. రాజిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్‌కు సంబంధించి ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, డీడీఓలకు కూడా కనీస వివరాలు తెలియజేయకుండా ప్రీమియం డిడక్షన్ చేయడం అన్యాయమని అన్నారు. భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగులైనా లేదా పెన్షనర్లైనా ఇద్దరి నుంచి ప్రీమియం కట్ చేయడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే సమస్యను సమీక్షించి సరైన విధి-విధానాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ, పీఆర్‌సీ గడువు ముగిసి మూడేళ్లు అయినప్పటికీ ఇంత ఆలస్యం గతంలో ఎప్పుడూ జరగలేదని అన్నారు. ముఖ్యమంత్రి వెంటనే కమిషన్ రిపోర్టును అందుకొని పీఆర్‌సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చకినాల రామ్మోహన్ మాట్లాడుతూ, జులై నెలలో ఇచ్చే డీఏతో పెండింగ్ డీఏల సంఖ్య ఆరుకు పెరుగుతుందని, తలసరి ఆదాయం తక్కువ ఉన్న రాష్ట్రాల్లో కూడా ఇంత డీఏ పెండింగ్‌లో లేదని తెలిపారు. ప్రభుత్వం పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి, జిల్లా ప్రధాన కార్యదర్శి చకినాల రామ్మోహన్, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె. నారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు హుమేరా జుబేన్, జిల్లా కార్యదర్శులు ఏ. శ్రీనివాస్, బి. రమేష్, ఆడిట్ కమిటీ కన్వీనర్ యు. శంకర్, రాష్ట్ర కౌన్సిలర్ టి. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**హుజురాబాద్, జూన్ 19: (పీపుల్స్ డైరీ) :** హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను హుజురాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసిని మనోజ్ రావు పాల్గొని కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాహుల్ గాంధీ దేశ ప్రజల సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, వార్డు సభ్యులు, యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ, సేవాదళ్ నాయకులు, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేస్తున్న కృషి కొనసాగాలని నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

# సైదాపూర్ లో కిరాణా షాప్ పాన్, బెల్ట్ షాపులపై ప్రత్యేక తనిఖీలు

**నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు-ఎస్సై కొప్పుల స్వాతి**



**సైదాపూర్ జూన్ 19 ( . పీపుల్స్ డైరీ) :** కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం ఆదేశాల సైదాపూర్ మండల కేంద్రంలోని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో ఉన్న పాన్ షాపులు, బెల్ట్ షాపులపై శుక్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు గుట్కా, పొగాకు ఉత్పత్తులు, సిగరెట్లు తదితర నిషేధిత వస్తువుల విక్రయాలపై తనిఖీలు చేపట్టి, దుకాణదారులకు చట్ట నిబంధనలపై అవగాహన కల్పించారు. విద్యాసంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎస్సై కొప్పుల స్వాతి ఏఎస్ఐ తిరుపతి పోలీస్ లు తదితరులు తనిఖీలలో పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుక




**కమలాపూర్ జూన్ 19 (పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, యూత్ కాంగ్రెస్ నాయకుడు గాలిబు నవీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్ల రమేష్,డాక్టర్ మౌటం కుమారస్వామి, పోడేటి బిక్షపతి, తడక శ్రీకాంత్, పుల్ల శోభన్ , పల్లె సమ్మిరెడ్డి, పెరుమాండ్ల పరశురాములు, ధర్మల శ్రీకాంత్, సముద్రాల కృష్ణ జరగాలి శివకృష్ణ ఆకిన పెల్లి బిక్షపతి కిన్నెర కృష్ణమూర్తి మిల్కురి శ్రీనివాస్, జన్ను బిక్షపతి పుల్ల ఐలయ్య భాష బోయిన రమేష్ శనిగరపు రమేష్, వంటకాల రాజిరెడ్డి, మాట్ల కళ్యాణ్, చందా బోయిన సాయి రామకృష్ణ గుంపుల అశోక్, తాటిపాముల రాములు, కొమురెల్లి, చిలువేరు రవి, తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా శిక్షణ తరగతులు



**కోహెడ జూన్ 19 (పీపుల్స్ డైరీ) :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026 కార్యక్రమంలో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్లకు, సూపర్వైజర్లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగినది. ముఖ్య అతిథిగా రెవెన్యూ డివిజనల్ అధికారి వి. రామ్మూర్తి హాజరై బిఎల్ఓ లకు ఈ కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను, ఇట్టి కార్యక్రమంలో భాగంగా వారు నిర్వర్తించవలసిన విధులను గురించి తగు సూచనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ లకు మాస్టర్ ట్రైనర్ ప్రభాకర్ రెడ్డి, శిక్షణ ఇవ్వడం జరిగినది ఇట్టి శిక్షణ తరగతులలో కోహెడ తహసిల్దార్ సామల నవీన్ కుమార్, బిఎల్ఓ సూపర్వైజర్లు వివిధ పార్టీల బూతుల ఏజెంట్లు పాల్గొనడం జరిగినది.

## ముగిసిన "ఏ ఐ మరియు డిజిటల్ లెర్నింగ్ "శిక్షణ




**మెట్ పల్లి జూన్ 19: (పీపుల్స్ డైరీ) :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రోజు న కృత్రిమ మేధస్సు (ఏ ఐ) మరియు డిజిటల్ కార్యక్ర మం శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంక య్య మాట్లాడుతూ, కోరుట్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళా శాలలో లెక్చరర్ గా పని చే స్తున్న ఎస్.సందీప్ ను మా కళాశాలకు ట్రైనర్ గా రా వడం సంతోషకరమన్నారు.మా కళాశాల విద్యార్థు లు, వివిధ పాఠశాలల్లో 30 గంటల పాటు శిక్షణ ఇవ్వ డం జరుగుతుందని, దాం తో విద్యార్థులకు నైపుణ్యా లు బాగా పెరుగుతాయని ప్రిన్సిపాల్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, ఫ్యాకల్టీ కో- ఆర్డినేటర్ లు బిల్ల రాజేందర్,ఏ.మనోజ్ కుమార్ నాతో పాటు బోధన మరియు బోధనేతర సిబ్బం ది విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ సందీప్ ను ప్రిన్సి పాల్ నేతృత్వంలో కళాశాల సిబ్బంది శాలువాతో ఘ నంగా సన్మానించి సత్క రించారు.

## డిప్యూటీ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన పి. కళావతి



**చిగురుమామిడి,జూన్19 (పీపుల్స్ డైరీ) :** గంగాధర నుంచి బదిలీపై వచ్చిన పి. కళావతి శుక్రవారం చిగురుమామిడి మండల డిప్యూటీ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్న కళావతికి రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏలు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను చివరి లబ్ధిదారుడి వరకు చేరవేస్తానని తెలిపారు. భూ సమస్యలు, ధరణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు ఎలాంటి మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా తనను కలవవచ్చని, తన ఛాంబర్ తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, మండల పరిధిలోని వీఆర్వోలు, వీఆర్ఏలు, స్థానిక ప్రజాప్రతి నిధులు పాల్గొని నూతన డిప్యూటీ తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ..

### ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**భీమదేవరపల్లి, జూన్ 19:(పీపుల్స్ డైరీ ) :** భారత జాతీయ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలను భీమదేవరపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీ భవిష్యత్తులో దేశ ప్రధాని కావాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారుఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్, హుస్నాబాద్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ పోగుల శ్రీకాంత్, మండల వైస్ ప్రెసిడెంట్లు చిటుకూరి అనిల్, గుడికందుల రాజు, బుర్ర ప్రశాంత్,హుస్నాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి బొల్లంపల్లి కాంతారావు, అసెంబ్లీ కార్యదర్శి వల్లెపు మహేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆదరి రాజేందర్, గిరబోయిన అఖిల్ యాదవ్, చిట్కూరి నితిన్, రవితేజ, నిఖిల్, ఎలబాక సురేష్, కూన ప్రశాంత్, శేఖర్, షఫీ, కైసర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నషా ముక్త్ భారత్ వారోత్సవాలకు శ్రీకారం

### మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్‌లో పోస్టర్ ఆవిష్కరణ



**మేడ్చల్, జూన్ 19(పీపుల్స్ డైరీ) :** భారత ప్రభుత్వం చేపట్టిన "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ వారోత్సవాల సందర్భంగా మెడ్చల్-మల్కాజిగిరి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో శుక్రవారం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మరియు జిల్లా సంక్షేమ అధికారి శారద నషా ముక్త్ భారత్ వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత, కుటుంబ, సామాజిక జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ, నషా ముక్త్ భారత్ అభియాన్ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జిల్లా వ్యాప్తంగా వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత, విద్యార్థులు మరియు ప్రజలు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని పిలుపునిచ్చారు.నషా ముక్త్ భారత్ వారోత్సవాల ద్వారా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, మత్తు పదార్థాల వినియోగ నిర్మూలనకు సామూహిక కృషిని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.


# మేడ్చల్‌లో డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ మౌనిక ఆకస్మిక తనిఖీలు

- **కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్లు, బ్యూటీ పార్లర్లలో విస్తృత పరిశీలన**



**మేడ్చల్, జూన్ 19(పీపుల్స్ డైరీ) :** ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ మేడ్చల్ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ మౌనిక శుక్రవారం మేడ్చల్ పట్టణ పరిధిలోని పలు వ్యాపార సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్లు, బ్యూటీ పార్లర్లలో విక్రయిస్తున్న ఉత్పత్తుల నాణ్యత, గడువు తేదీలు, లేబులింగ్ విధానం, నిబంధనల అమలును క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల సందర్భంగా కిరాణా దుకాణాల్లో విక్రయిస్తున్న సబ్బులు, పౌడర్లు, లోషన్లను పరిశీలించిన అధికారులు, ఫ్యాన్సీ స్టోర్లలో ఫేస్ పౌడర్లు, క్రీములు, లిప్ బామ్స్ వంటి సౌందర్య ఉత్పత్తులను తనిఖీ చేశారు. అలాగే బ్యూటీ పార్లర్లలో వినియోగిస్తున్న ఫేస్ క్రీములు, బ్యూటీ పౌడర్లు తదితర ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ మౌనిక మాట్లాడుతూ, వ్యాపారులు చట్టబద్ధమైన మరియు ప్రమాణాలకు అనుగుణమైన ఉత్పత్తులనే విక్రయిం చాలని సూచించారు. గడువు ముగిసిన లేదా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఉత్పత్తుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ప్రజారోగ్య సంరక్షణలో ప్రత్యేక చొరవ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ మౌనిక విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజారోగ్య రక్షణ కోసం క్షేత్రస్థాయిలో నిరంతరం తనిఖీలు నిర్వహిం చడం అభినందనీయమని స్థానికులు పేర్కొంటున్నారు. నిబంధనల అమలులో రాజీపడకుండా ప్రజల భద్రతే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆమె సేవలను పలువురు ప్రశంసిస్తున్నారు.

# హేమాద్రి వెంకటేశ్వర స్వామి మహోత్సవంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి



**మేడ్చల్ కీసర, జూన్ 19(పీపుల్స్ డైరీ):** మేడ్చల్ జిల్లా రాంపల్లి దాయరా వేంకు గుట్టపై కొలువై ఉన్న హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామివారి ప్రతిష్ఠ మండల పూజా మహోత్సవం శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించిన ఎమ్మెల్యే రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. పూజల అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆలయ విశిష్టతను కొనియాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా విశేష సేవలు అందిస్తోందని అన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

### భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం

ప్రతిష్ఠ మండల పూజా మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను భక్తిశ్రద్ధలతో స్వీకరించారు.ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# హేమాద్రి వెంకటేశ్వర స్వామి ప్రతిష్ఠ మండల పూజల్లో పాల్గొన్న కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్

- **హేమాద్రి వెంకటేశ్వర స్వామి ప్రతిష్ఠ మండల పూజల్లో పాల్గొన్న కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రామలింగం,ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి**



**మేడ్చల్ కీసర జూన్ 19(పీపుల్స్ డైరీ):** మేడ్చల్ జిల్లా కీసర మండలం రాంపల్లి దాయర గ్రామంలోని వేంకులోని గుట్టపై స్వయంభువుగా వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ హేమాద్రి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ప్రతిష్ఠ మండల పూజా మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రామలింగం ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ ఆయనకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ రామలింగం స్వామివారికి ప్రత్యేక అర్చనలు చేసి రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. పూజల అనంతరం ఆయన స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆలయ విశిష్టతను కొని యాడారు. స్వయంభువుగా వెలసిన హేమాద్రి వెంకటేశ్వర స్వామి ఆలయం ఆ ధ్యాత్మిక క్షేత్రంగా భక్తుల విశ్వా సానికి నిలయంగా మారిందని పేర్కొన్నారు.ప్రతిష్ఠ మండల పూజా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల గోవింద నామస్మరణలతో మారుమోగగా, తీర్థప్రసాదాల పంపిణీ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, స్థానిక ప్రముఖులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతులు పంట మార్పిడిపై ద్రుష్టి పెట్టాలి-ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి జూన్ 19 పీపుల్స్ డైరీ :** వాతావరణ అనుకూలతను బట్టి రైతులు పంటల సాగు చేపట్టాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఏ ఎస్ ఆర్ గార్డెన్స్ లో వ్యవసాయ శాఖ ఆత్మ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కిసాన్ మేళా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. రైతుల ఆర్థికాభివృద్ధికి 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసినట్లు స్పష్టం చేశారు. రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో సమృద్ధిగా అందిస్తున్నామని తెలిపారు. రైతులు పంట మార్పిడి ద్వారా అధిక ఆదాయం పొందే విధంగా పంటల సాగు చేపట్టాలని సూచించారు. మక్కలు, అపరాలు, వాణిజ్య పంటల సాగుకు రైతులు మొగ్గు చూపాలని తెలిపారు. ఇట్టి పంటలకు ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం యొక్క ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ రైతుల యొక్క సంక్షేమానికి ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతు ఆరుకాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులు పంటలు సాగుపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సన్న బియ్యానికి 14 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 1.19 లక్షల మెట్రిక్ టన్నులు మక్కలు దిగుమతి వచ్చినప్పటికీ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసామన్నారు. రైతులను మభ్య పెట్టే మిల్లర్లు, వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని అవసరమైతే మిల్లులను సీజ్ చేస్తామని తెలిపారు. ట్యాబ్ ఎంట్రీ, ట్రక్ షీట్ సకాలంలో జారీ చేయకపోవడం వల్ల రైతులకు కొంత ఇబ్బంది కలిగిందని భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి రాకుండా చూస్తామని తెలిపారు. ఎల్ నినో వల్ల తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సూచించిన పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కిసాన్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కిసాన్ మేళాలో పంటల సాగులో శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించేందుకు రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రైతులకు వ్యవసాయంలో ఆధునిక సాంకేత పరిజ్ఞానం అందుబాటులో ఉన్నదని వాటన్నిటిని వినియోగించుకోవాలని సూచించారు. భూసారన్ని బట్టి పంటలు సాగు చేయాలని తెలిపారు. పంటల వైవిధ్యం వల్ల భూసారం పెరుగుతుందని వ్యవసాయ సాంకేతిక శాస్త్రవేత్తలు యొక్క సలహాలు సూచనలు పాటించాలని సూచించారు. యూరియా రైతువేదికలలో విక్రయిస్తున్నామని పటిష్ట పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. యూరియా కొరకు రైతులు యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి బాబూరావు, సహకార అధికారి వాలియా నాయక్, పశు సంవర్ధక అధికారి డా కుమార స్వామి, ఉద్యాన అధికారి తిరుపతి, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్ అప్పం కిషన్, సింగిల్ విండో చైర్మన్లు తిరుపతి రెడ్డి, కుమార్ యాదవ్, సంపత్, నర్సింగ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్లు కిష్టన్న, పంతగాని తిరుమల, గుమ్మడి శ్రీదేవి వ్యవసాయ అధికారులు, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నిర్మాణాన్ని పెంచి,ప్రజాసంఘాలను బలోపేతం చేయాలి

- **సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**



**చిగురుమామిడి,జూన్19 (పీపుల్స్ డైరీ):** భారత దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ కారణమని,అప్పుల భారాన్ని,ధరల భారాన్ని మోడీ ప్రజలపై వేస్తున్నాడని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆరోపించారు.శుక్రవారం చిగురుమామిడి మండల కేంద్రంలోని ముస్కు రాజిరెడ్డి స్మారక భవన్ లో సిపిఐ మండల కౌన్సిల్ సేవ్స్ సమావేశం తమ్మిశెట్టి రవీందర్ అధ్యక్షతన జరిగింది.అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజలపై రోజు రోజుకు పెనుభారం మోపుతుందని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి దేశానికి 55 లక్షల కోట్లకు పైగా అప్పులు ఉంటే 12 సంవత్సరాలలో దానికి నాలుగింతలు పెరిగి దాదాపుగా 214 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసిన మోడీ ప్రభుత్వం ప్రజలపై అడ్డగోలుగా పన్నుల భారం వేస్తుందని, రాష్ట్రంలోని బీజేపీ ఎంపీలు ధరల పెరుగుదలను చూస్తూ ఉన్నారే తప్పా చేసిందేమీ లేదని,డబుల్ ఇంజన్ సర్కార్ వస్తాదని కళలు కంటున్న బీజేపీ 12 ఏళ్లలో వంట గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలు డబుల్ చేసిందని,ఇంకా పెరుగుతాయని సంకేతాలు ఇవ్వడం సిగ్గుచేటని,మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెంచిందని, 75రూపాయలు ఉన్న కిలో నూనె నేడు 180 రూపాయలు పెరిగిందని,కంది,పెసర,శనిగ పప్పులు,నిత్యం వంటకు ఉపయోగపడే ప్రతీ వస్తువు ధర పెంచడంతో పేదల కొనుగోలు శక్తి పడిపోయిందని అన్నారు.దేశ సంపదను అదానీ,అంబానీ లకు దోచిపెడుతుందని,పెట్టుబడి దారులకు కోట్ల రూపాయల బకాయిలు మాఫీ చేస్తూ అనేక రాయితీలు ఇస్తుందని,దేశానికి అన్నం పెట్టే రైతులకు మాత్రం రుణాలు,రాయితీలు ఇవ్వడంలే దన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగారి చెందిన పూనుకోవద్దు అని, కూలీల పొట్టలు కొడుతుందని,60 శాతం కేంద్రం 40% రాష్ట్రాలు ఆ పథకానికి నిధులు ఇవ్వాలని చెప్పడం దారుణమ ని,రాష్ట్రాల వాటా ధనాన్ని పెంచి రాష్ట్రాలపై భారం వేస్తుందని,హక్కులను హరిస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు వెంటనే చెల్లించాలని వెంకటరెడ్డి కోరారు.మండలంలో పార్టీ,ప్రజా సంఘాల నిర్మాణాన్ని బలోపేతం చేయడం కోసం శ్రేణులు పనిచేయాలని,సమస్యలపై ఉద్యమాలు నిర్వహించాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,బూడిద సదాశివ,మావురపు రాజు,తేరాల సత్యనారాయణ,ముల్కనూర్ ఉప సర్పంచ్ పైడిపల్లి వెంకటేష్,వార్డు సభ్యురాలు రాకం అంజవ్వ ,మహిళా సమాఖ్య నాయకురాలు కయ్యం సుజాత,వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు,కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం...



**మట్టెవాడ, జూన్ 19 (పీపుల్స్ డైరీ):** బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని కాశిబుగ్గ కేవిఎస్ ఫంక్షన్ హాలులో శంకర్ కంటి హాస్పిటల్ వారి సహకారంతో ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 2,000 మంది పేద, మధ్యతరగతి ప్రజలు ఈ కంటి వైద్య శిబిరంలో పాల్గొని తమ కంటి పరీక్షలు చేయించుకున్నారు. నిపుణులైన వైద్యుల బృందం పాల్గొని రోగులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా అద్దాలు తదుపరి చికిత్సపై సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి వినీత్ రావు మాట్లాడుతూ ఎర్రబెల్లి ప్రదీప్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం మా ట్రస్ట్ ప్రధాన లక్ష్యం. ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు. ముఖ్యంగా పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఇలాంటి ఉచిత కంటి శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాము. ఈరోజు నిర్వహించిన శిబిరంలో భారీగా ప్రజలు పాల్గొనడం మాకు ఎంతో సంతోషాన్ని కలిగించింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల ను మరింత విస్తృతంగా చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్ధం నరేష్, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, రత్నం సతీష్ సా, మల్లాడి తిరుపతిరెడ్డి, రాణా ప్రతాపరెడ్డి, త్రిలోక్, స్థానిక నాయకులు, వైద్యులు, వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఏవివి విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ




**మట్టెవాడ, జూన్ 19 (పీపుల్స్ డైరీ):** వరంగల్ నగరంలోని ఏవీవీ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ వరంగల్ వారు రూ.25 వేల విలువైన నోటు పుస్తకాల ను విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భుజేందర్ రెడ్డి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి రోటరీ క్లబ్ వరంగల్ వారు మా ఏవీవీ పాఠశాలకు తమ వంతు సహాయాన్ని అందచేస్తున్నారన్నారు. ఈ సంవత్సరం 300 మంది విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు అందచేసి వారి విద్యాభ్యాసానికి చక్కటి తోడ్పాటును అందిస్తున్నారన్నారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కొండూరు శివప్రసాద్ ఏవీవీ పూర్వ విద్యార్థిగా తన మధురస్మృతులను గుర్తు చేసుకుంటూ ఈ పవిత్ర ప్రాంగణంలో చదువుకుంటున్న మీరంతా నాలాగా ఉన్నత స్థాయిలో నిలవాలని కోరుకున్నారు. ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్ టి.వాసుదేవులు, రోటరీ క్లబ్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బబ్బుల వెంకటేశ్వర్లు, కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ డాక్టర్ చందా విజయ్ కుమార్, శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, రోటరీ క్లబ్ ప్రతినిధులు మామిడాల సుధాకర్, కొమురవెల్లి రవీందర్, అనంతుల కుమారస్వామి, ఎల్లంకి రాజయ్య తదితరులు ప్రసంగించారు. అనంతరం విద్యార్థులందరికీ నోటు పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు.



# కలెక్టర్ ఆదేశాలతో ఇసుక రీచ్‌ల తనిఖీ

## నిబంధనల అమలుపై ఆరా

**నర్సింహులపేట, జూన్ 19 (పీపుల్స్ డైరీ):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ఆకేరు వాగు ఇసుక రీచ్‌లను శుక్రవారం రెవెన్యూ, పోలీసు, గనుల శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీ చేశారు. ఇసుక తవ్వకాలు, నిల్వలు, రవాణా కార్యకలాపాలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కొనసాగుతున్నాయా అనే అంశంపై క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. తొర్రూర్ ఆర్డీవో ఆధ్వర్యంలో జరిగిన తనిఖీల్లో మహబూబాబాద్ గనులు, భూగర్భ శాఖ సహాయ సంచాలకులు, తొర్రూర్ సీఐ, తహసీల్దార్, నర్సింహులపేట ఎస్సైతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇసుక తవ్వకాల నిర్వహణ, రవాణా అనుమతులు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అక్రమ ఇసుక తవ్వకాలు, అనధికారిక రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక రీచ్‌ల నిర్వహణలో పారదర్శకత పాటిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకై హైకోర్టును ఆశ్రయించిన గ్రామస్తులు

**మొగుళ్లపల్లి, జూన్ 19 (పీపుల్స్ డైరీ) :** మండలంలో ప్రభుత్వ భూముల పరిరక్షణకై హైకోర్టును ఆశ్రయించిన గ్రామస్తులు మొగుళ్లపల్లి మండలంలోని ఇప్పలపల్లి, గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్తలు దూడపాక పోచయ్య, దూడపాక రాజేశం ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఇప్పలపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 207, 281లో ఉన్న ప్రభుత్వ భూమి, ఎస్ ఆర్ ఎస్ పి కాలువ భూమిని అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని ఆరోపిస్తూ. 17 జూన్ రోజున హైకోర్టులో రిట్ పిటిషన్ నం.18866/2026 దాఖలు చేశారు. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు తదితరులను ప్రతివాదులుగా చేర్చడంతో పాటు ఆక్రమణలకు పాల్పడ్డారని ఆరోపిస్తున్న సబ్బానీ రవికుమార్‌ను 12వ ప్రతివాదిగా పేర్కొన్నా రు. పిటిషన్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం ప్రభుత్వ భూమిలో అక్రమంగా మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంకులు నిర్మించడం, ప్రజల రాకపోకలకు ఉపయోగపడే బండ్లబాటను ఆక్రమించడం వంటి చర్యలు గ్రామ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నాయని ఆరోపించారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదని పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ ఆక్రమణలపై చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తులు కొందరి వ్యక్తిగత ప్రయోజనాలకు బలికాకూడదని, ప్రజల అవసరాల కోసం వాటిని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ప్రభుత్వ అధికారుల ను తమ చట్టబద్ధ విధులను నిర్వర్తించేలా ఆదేశించాలని, ప్రభుత్వ భూములపై ఉన్న ఆక్రమణలను తొలగించి ఆ స్థలాన్ని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాలనే ఉద్దేశంతో పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఈ కేసు 25 జూన్ 2026రోజున విచారణకు రానున్నది ఈ కేసు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.శ్రవణ్ కుమార్ బెంచ్ ఎదుట విచారణ కానున్నది.



# శాంతిభద్రతల పరిరక్షణే ప్రాధాన్యం

## ఎస్సై మాలోత్ వెంకన్న

**నర్సింహులపేట, జూన్ 19 (పీపుల్స్ డైరీ):** శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై మాలోత్ వెంకన్న స్పష్టం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అభద్రతా భావాన్ని కలిగించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇరు వర్గాల మధ్య ఘర్షణలు, మద్యం మత్తులో దాడులకు పాల్పడే యువతపై ప్రత్యేకంగా పర్యవేక్షణ కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. అవసరమైతే నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసి జైలుకు పంపడం, కేసులు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. పాత నేరస్తులు, తీవ్రమైన కేసుల్లో ఉన్న నిందితులపై నిరంతర నిఘా ఉంచినట్లు వెల్లడించారు. ప్రతి నెలా పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించి నేరాల పునరావృతిని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరిస్థితి తీవ్రతను బట్టి ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు బదులుగా చట్టాన్ని కఠినంగా అమలు చేస్తామని హెచ్చరించారు. కాలనీలు, రహదారుల వెంట ఆకతాయిలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారాన్ని ప్రజలు 100కు తెలియజేయాలని ఆయన సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, ఆకతాయిలపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై వెంకన్న స్పష్టం చేశారు.

# సుభాష్ కాలనీలో 'అమ్మ మాట - అంగన్వాడి బాట'

**భూపాలపల్లి, జూన్ 19 (పీపుల్స్ డైరీ) :** చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారంపై తల్లుల్లో అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన 'అమ్మ మాట - అంగన్వాడి బాట' కార్యక్రమాన్ని భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని తల్లులకు పలు సూచనలు చేశారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ రజిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి (డీడబ్ల్యూఓ) మల్లీశ్వరి, స్థానిక కౌన్సిలర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీడబ్ల్యూఓ మల్లీశ్వరి మాట్లాడుతూ... ప్రతి తల్లి 'అమ్మ మాట- అంగన్వాడి బాట' కార్యక్రమం ద్వారా అందిస్తున్న సూచనలను పాటిస్తూ పిల్లల ఆరోగ్యం, పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. చిన్నారులకు సమతుల్య ఆహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడుతుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్య పరిరక్షణ చర్యలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.





ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు వసంత, సుజాత, సరూప, రమతో పాటు పలువురు తల్లులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా సిపిఎం



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న సిపిఎం నాయకులు

**గోవిందరావుపేట, జూన్ 19 (పీపుల్స్ డైరీ) :** ఎస్సీ కాలనీకి చెందిన కట్ల సాంబయ్య అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం సిపిఎం పార్టీ నాయకులు సాంబయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు, పేద ప్రజల పక్షాన సిపిఎం ఎల్లవేళల పార్టీ అండగా ఉంటుందని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి సోమ మల్లారెడ్డి అన్నారు, ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు అంబాల మురళి, సిఐటి వినాయకులు పల్లపురాజు, పొదిళ్ల చిట్టిబాబు, క్యాతం సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కీర్తిరెడ్డి



**మొగుళ్లపల్లి, జూన్ 19(పీపుల్స్ డైరీ) :** మండలం మొట్లపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన పిల్లలమర్రి రామలింగారావు, కుటుంబ సభ్యులను, గుండ్లకర్తి గ్రామానికి చెందిన పోతుగంటి చిన్న ఐలయ్య, కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, చందుపట్ల కీర్తి రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, పాల్గొని, మృతుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా కల్పించారు. జిల్లా ఉపాధ్యక్షులు మోరే రవీందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, మండల అధ్యక్షులు మోరే వేణుగోపాల్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్,వంగ రవి, సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ రెడ్డి,తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, బాధిత కుటుంబ సభ్యులకు దుఃఖాన్ని భరించే మనోధైర్యం ప్రసాదించాలని నాయకులు ఆకాంక్షించారు.

# నూతన ఎంపీడీవోను సన్మానించిన ఉప సర్పంచ్‌లు



**నర్సింహులపేట, జూన్ 19 (పీపుల్స్ డైరీ) :** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో రాంప్రసాద్‌ను మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చుక్క వేణు, జిల్లా ఉపాధ్యక్షుడు కాస యాకయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు, మండల అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు జోగి ఉమేష్, యాకూబ్, యూత్ నాయకుడు నిమ్మల శ్రీను యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి తొలగించి మొరం పనులు చేపడుతున్నాం : సర్పంచ్ సుమలత

**గోవిందరావుపేట, జూన్ 19 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధి పసర నాగారం గ్రామపంచాయతీ ఐదవ వార్డులో గతంలో పోసిన మట్టిని తొలగించి మొరం పనులు చేపట్టడం జరుగుతుందని సర్పంచ్ భూక్యసమలతో తెలిపారు, ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ అన్ని వీధులు సక్రమంగా బాగు చేయాలనే లక్ష్యంతోనే మొరం పనులు చేపట్టడం జరుగుతుందని ఆమె అన్నారు, ఎవరు కూడా గ్రామపంచాయతీ పాలకవర్గం అపోహలు పెట్టుకోకుండా పాలకవర్గానికి సహకరించి అభివృద్ధికి తోడ్పడాలని సర్పంచ్ సుమలత గ్రామ ప్రజలను కోరారు.



# పండుగ వాతావరణంలో సామూహిక అక్షరాభ్యాసం

## మొట్లపల్లి ప్రాథమిక పాఠశాలలో 25 మంది విద్యార్థులకు నూతన అడ్మిషన్లు - విజయవంతంగా కొనసాగుతున్న ప్రభుత్వ 'బడిబాట'




**మొగుళ్లపల్లి, జూన్ 19 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'బడిబాట' (ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట) కార్యక్రమంలో భాగంగా మొగుళ్లపల్లి మండలం పరిధిలోని మొట్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహిం చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడం, నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా సాగుతున్న ఈ బడిబాట కార్యక్రమం మొట్లపల్లిలో విజయవంతమైంది. ఈ విద్యా సంవత్సరానికి గాను పాఠశాలలో కొత్తగా 25 మంది చిన్నారులు ప్రీ ప్రైమరీ లో అడ్మిషన్ పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. నూతనంగా పాఠశాలలో చేరిన ఈ 25 మంది విద్యార్థులతో ఉపాధ్యాయులు, అతిథులు సంప్రదాయబద్ధంగా సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ విశేష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి లింగాల కుమారస్వామి మాట్లాడుతూ.. "ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి వసతులతో పాటు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల మోజులో పడకుండా తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలి" అని పిలుపునిచ్చారు. గ్రామ ఉపసర్పంచ్ ఆళ్ల ముత్యం రెడ్డి మాట్లాడుతూ.. "గ్రామ అభివృద్ధిలో పాఠశాల పాత్ర ఎంతో కీలకమని, పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం గ్రామ పంచాయతీ తరఫున పాఠశాలకు ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తాం" అని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్న సరిత మాట్లాడుతూ.. తమ పాఠశాలపై నమ్మకంతో ఒకేసారి 25 మంది చిన్నారులను బడిలో చేర్పించిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తమ ఉపాధ్యాయ బృందం నిరంతరం కృషి చేస్తుందని ఆమె హామీ ఇచ్చారు. ఈ ఉత్సాహభరితమైన కార్యక్రమంలో ఉపాధ్యాయులు తోటపల్లి మహేష్, ఉయ్యాల సురేందర్, పైడాకుల శ్రీధర్, సునీత, మేకల రమేష్, అంగన్‌వాడీ టీచర్లు సామల రమ, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. పిల్లల విద్యాభ్యాసానికి తొలిమెట్టు అయిన ఈ అక్షరాభ్యాస వేడుక అందరిలోనూ నూతన ఉత్సాహాన్ని నింపింది.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..

## మహాన్నదానం - భారీ కేక్ కటింగ్



**మట్టెవాడ, జూన్ 19 (పీపుల్స్ డైరీ):** కొండా దంపతుల ఆదేశానుసారం కొండా దంపతుల నాయకత్వంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తాలో భారీ కేక్ కట్ చేసి 2,000 మందికి మహా అన్నదానాన్ని కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా గోపాల నవీన్ రాజ్ మాట్లాడుతూ గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబమని కొనియాడారు. రాహుల్ గాంధీ బావి భారత ప్రధాని కావాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ కోరుకుంటున్నట్లు తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కొండా దంపతుల నాయకత్వంలో రంగశాయిపేట నుండి పోచమ్మ మైదాన్ జంక్షన్ వరకు రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల కోసం గాంధీ కుటుంబం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, కొత్తపెల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మబ్బు ప్రవీణ్, కురిమిళ్ళ సంపత్, క్యాతం రవీందర్, మాజీ కార్పొరేటర్లు కత్తెరశాల వేణుగోపాల్, జారతి రమేష్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, బస్వరాజ్ కుమార్, సురేష్ జోషి, ముష్కమల్ల అరుణ సుధాకర్, గుండు చందన పూర్ణచందర్, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, పల్లం పద్మా రవి, వస్కుల బాబు, భోగి సువర్ణ సురేష్, పోషాల పద్మ, కేడల పద్మ, కావటి కవిత, బత్తిని వసుంధర, నాగపురి కల్పన, చింతాకుల అనిల్, కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు జారతి శ్రీనివాస్, భద్రకాళి ట్రస్ట్ బోర్డు సభ్యులు జారతి వెంకటేశ్వర్లు, తొగరు క్రాంతి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కొండా దంపతుల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో రాహుల్‌ను ప్రధాని చేసే వరకు విశ్రమించొద్దు

**మట్టెవాడ, జూన్ 19 (పీపుల్స్ డైరీ):** జాతీయ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ 56వ పుట్టిన రోజును పురస్కరించుకొని వరంగల్ పోచమ్మ సెంటర్లో కేక్ కట్ చేసి వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేసే వరకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కంకణ బద్ధుల్లా పని చేస్తారని చెప్పి ప్రమాణం చేస్తూ మరొకసారి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, నల్లగొండ రమేష్, మాజీ కార్పొరేటర్లు గుండేటి నరేందర్, బస్వరాజు శిరీష, శ్రీమాన్, జన్ను అనిల్, జిల్లా ఎస్సీ విభాగ అధ్యక్షుడు చిలువేరు శీను, మాజీ కార్పొరేటర్లు తత్తరి లక్ష్మణ్, దామెర సర్వేశ్, జన్ను అరుణ్, జన్ను రవి, వరంగల్ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు కొరవి పరమేష్, వరంగల్ అధ్యక్షుడు సలీం, విజన్ అధ్యక్షులు కరుణాకర్, సాజిద్, సన్నీ, సందీప్, బొలుగొడు శ్రీనివాస్, ఇంతియాజ్, ప్రవీణ్, చాగంటి శ్రీనివాస్, గోరంటల రాజు, మరాఠీ ప్రభాకర్, కమల్ భాష, గిన్నారం రాజు, జన్ను ఆదాము, కూరతోట సదానందం, తజముల్ ఖాన్, దినేష్, సోమలక్ష్మి, గిరిగిరి పుష్ప, కొయ్యడ ఉమ, గజ్జల లింగమూర్తి, చంద్రమౌళి, హాలీవుడ్ శీను తదితరులు పాల్గొన్నారు.





# భవిష్యత్ తరాలకు దిక్సూచి రాహుల్ గాంధీ

### మండల కేంద్రంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**శాయంపేట, జూన్ 19,(పీపుల్స్ డైరీ) :** భవిష్యత్ తరాలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిక్సూచి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేసుకున్నారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ దాక జోడో యాత్ర చేసి దేశాన్ని సంఘటితం చేశారని , యూపీఏ హయాం లో రెండుసార్లు ప్రధాని పీఠాన్ని అధిరోహించే అవకాశం వచ్చినప్పటికీ తృణప్రాయంగా పదవిని వదులుకున్న త్యాగశీలి అని కొనియాడారు. దేశంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో కులగణన అనే అంశాన్ని తీసుకువచ్చిన గొప్ప నాయకుడని అన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని, రాబోవు రోజుల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త రాహుల్ గాంధీని ప్రధాని చేయడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైనాల కుమారస్వామి, నిమ్మల రమేష్, దుబాసి కృష్ణమూర్తి, వైద్యుల వెంకటరాజిరెడ్డి, సర్పంచ్ గజ్జి ఐలయ్య, మామిడిపల్లి సాంబయ్య నాయకులు బాసని రవి,జగన్, లడే రాజ్ కుమార్, మారపెల్లి రాజేందర్, మసికే కుమార్, వడ్డేపల్లి శ్రీను, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# గణపురంలో రాహుల్ జన్మదిన వేడుకలు

**గణపురం, జున్ 19 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండల కేంద్రంలో లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు, ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ... రాహుల్ గాంధీ దేశ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న ప్రజానాయకుడని కొనియాడారు. యువత, రైతులు, కార్మికులు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఆయన రాజకీయ ప్రస్థానం కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, వార్డు మెంబర్లు తిక్క సంపత్, కొడెపాక అనిల్, మైనార్టీ నాయకులు ఎండి సైదుల్ పాషా, ఎస్కే జానీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసునూటి శంకర్, వడ్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.






# 'దేశ భవితకు దిక్సూచి రాహుల్ గాంధీ'

### మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు

**ఖమ్మం, జూన్ 19 (పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ భవితకు దిక్సూచి అని, ఆయనను భావి భారత ప్రధానిగా చూడడమే యావత్ దేశ ప్రజల ఆకాంక్ష అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ 56వ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. తుంబూరు దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ త్వరలోనే ప్రధాని పీఠాన్ని అధిరోహించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాపక్షపాతి అయిన ఆయన నాయకత్వంలో దేశం మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ఏదులాపురం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం, పార్టీ ముఖ్య నాయకులు మద్ది వీరారెడ్డి, వెంకట్‌కృష్ణ, ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్, రంజిత్ నాయక్, రవి, పీఎస్ఆర్ సోషల్ మీడియా వారియర్స్ ఆరెంపుల బద్రిసాయి, బొడ్డు హర్షవర్ధన్ తదితరులున్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్‌ను ప్రధానిగా చూడాలనేది ప్రజల ఆకాంక్ష

**ఖమ్మం, జూన్ 19 (పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలను శుక్రవారం ఖమ్మం లోని గట్టయ్య సెంటర్‌లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నడుమ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ... ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు, సామాజిక న్యాయం అందించేందుకు రాహుల్ గాంధీ నిబద్ధతతో ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రధానిగా చూడాలనేది ప్రజల ఆకాంక్ష అని, భవిష్యత్తులో ఇది సాకారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు దీపక్ చౌదరి, సీనియర్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ప్రతిభా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, నాయకులు కిరణ్ నాయక్, మేడా వెంకట్రావ్, క్రాంతి, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**మొగుళ్లపల్లి, జూన్ 19 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మొగులపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆకుతోట కుమారస్వామి, బండి సుదర్శన్, మండల నాయకులు క్యాతరాజు రమేష్, చాట్ల రవీందర్, క్యాతరాజు లింగమూర్తి, మల్సన్ నరసింగరావు, ఎర్రబెల్లి కోటేశ్వరరావు, నీల రాజు బండారి రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# ఘనంగా రాహుల్ గాంధీ 56వ పుట్టినరోజు వేడుకలు

**గోవిందరావుపేట, జూన్ 19 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో ఘనంగా రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఘనత వారి కుటుంబానికి దక్కిందని కొనియాడారు, భారత దేశ ప్రజలను ఏకం చెయ్యడం కోసం భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ పాదయాత్ర చెయ్యడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ, నియంతృత్వ పోకడలపై నిరంతరం పోరాడుతూ, సామాన్య ప్రజలపక్షాన నిలుస్తున్న ప్రజానేత, భావి తరాల భవిష్యత్ నాయకులు రాహుల్ గాంధీ త్యాగాలకు వారసుడు, ప్రజాస్వామ్య ప్రేమికుడు, జనగణ సేవకుడు, భావి భారత నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపి తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ రేవంత్ రెడ్డి ద్వారా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన శ్రీ రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వారికి మరొక సారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాల నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, పాటుగా గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చేరి నాణ్యమైన విద్యను పొందాలి

**చిట్యాల, జూన్ 19 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధిలోని నవాబుపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్/డబ్ల్యూలో శుక్రవారం ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా పాఠశాలలో చేరిన చిన్నారులకు సంప్రదాయ బద్ధంగా అక్షరాభ్యాసం చేయించి అనంతరం చాక్లెట్లు మరియు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుసునపు కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు వర్క్ బుక్స్ నోట్ బుక్స్ 2 జతల యూనిఫాంలు మధ్యాహ్న భోజనం డిజిటల్ బోధన క్రీడలు మరియు సహపాఠ్య కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అతి త్వరలోనే ముఖ్య మంత్రి చేతుల మీదుగా 21 వస్తువులతో కూడా స్కూల్ కిట్ ను కూడా విద్యార్థులకు త్వరలోనే అందించబోతున్నట్టు కూడా తెలియచేశారు. కాబట్టి తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న అన్ని రకాల సదుపాయాలను వినియోగించుకుంటూ వారి భవిష్యత్తుకు బంగారుబాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దొడ్డ ఆదర్శ్ అంగన్‌వాడీ టీచర్లు రాజేశ్వరి వెంకటరమణ తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వ బడి బంగారు భవిష్యత్తుకు పునాది అనే నినాదంతో విద్యార్థుల చేరికలను మరింత పెంచేందుకు పాఠశాల యాజమాన్యం కృషి చేస్తున్నట్లు తెలిపారు.



# ఘనంగా అమ్మ మాట అంగన్వాడి బడి బాట



**చిట్యాల, జూన్ 19 (పీపుల్స్ డైరీ) :** నైన్ పాక అంగన్వాడి కేంద్రం -2 పరిధిలో అంగన్వాడీ టీచర్ సుజాత ఆధ్వర్యంలో అమ్మ మాట-అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ నక్క భాస్కర్ ఉప సర్పంచ్ గడ్డి రాములు వార్డ్ మెంబర్స్ ఎర్రబెల్లి సుధాకర్ నూక రజిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలు తల్లులతో కలిసి అమ్మ మాట అంగన్వాడి బడిబాట ర్యాలీ ఘనంగా నిర్వహించారు. అలాగే అంగన్వాడి సెంటర్ లో కొత్తగా నమోదైన పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ నక్క భాస్కర్ మాట్లాడుతూ మన అంగన్వాడి కేంద్రాలలో 3 నుండి 6 పిల్లలకు పౌష్టికాహారం తో పాటు ఆట పాటలతో విద్యను నేర్పడం జరుగుతుందని, పసిపిల్లలు అన్ని రకాల అభివృద్ధిలతో ఉన్నత స్థితిలో పెరిగేందుకు కృషి చేయడం జరుగు తుందని తమ పిల్లలని అంగన్వాడి కేంద్రంలకు పంపాలని వారు కోరారు. అలాగే పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా ముఖ్యమని తెలిపి హ్యాండ్ వాష్ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సుజాత కరుణ సుభద్ర హెల్పర్స్ సరోజన, వనమాల అస్మత్ ఆశా వర్కర్ సాయి వేద వివో ఉపాధ్యక్షురాలు పుష్పలీల, శ్యామల అధిక సంఖ్యలో పిల్లల తల్లిదండ్రులు మహిళలు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోపు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులు త్వరితగతిన జరగాలి**

**అత్యాధునిక వసతులతో పొనేకల్ లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం**

**జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్, యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**





**ఖమ్మం, జూన్ 19 (పీపుల్స్ డైరీ) :** ఖమ్మం రూరల్ మండల పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా, నియమిత గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం పాలేరు నియోజకవర్గం పరిధిలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి లో 108 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాయ్స్, గర్ల్స్ హాస్టల్ భవనాలు, ప్రధాన భవనం, అకాడమిక్ బ్లాక్ నిర్మాణాల పనుల పురోగతిని పరిశీలించారు. కార్మికులను పెంచి అనుసంధానంగా పనులు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పొన్నేకల్ లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ ప్రాంతాలను తిరుగుతూ, పనుల నాణ్యతను, భవనాల నమూనా మ్యాప్ లను పర్యవేక్షించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద లింక్, అంతర్గత రోడ్డు, ప్రణాళిక ప్రకారం 4 జూనియర్, 9 సీనియర్ హాస్టల్ బ్లాకులు, వెయిటింగ్ హాల్, అకాడమిక్ బ్లాక్ భవనాల నిర్మాణంకు కార్మికులకు అత్యధికంగా పెంచి, పనులను త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యా రంగం అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఉన్నత విద్య, మెరుగైన ఉపాధి కోర్సులను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం పూర్తయితే స్థానిక యువతకు సాంకేతిక విద్య అందుబాటులోకి వచ్చి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని అన్నారు. అదే విధంగా యంగ్ ఇండియా స్కూల్ పూర్తి కావడంతో పరిసర ప్రాంతాల విద్యార్థులకు మంచి విద్య అవకాశాలు అందుతాయని తెలిపారు. పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపే పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారి బుగ్గయ్య, ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు యం.వినయేందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులున్నారు.

## సాధారణ ప్రసవాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

**ఖమ్మం, జూన్ 19 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికి సత్వర మెరుగైన సేవలు అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. పాలేరు నియోజకవర్గంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, ఓపి రూమ్, ల్యాబ్, కాన్పుల అపరేషన్ థియేటర్, ప్రసుతి వార్డు, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. ఔషధ నిల్వల గదిని పరిశీలించి అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగులకు



అత్యవసర మందుల నిల్వలు, చికిత్స విధానంలో ఏలాంటి ఆలస్యం లేకుండా వైద్య సేవలు అందించా లని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్య వంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. తిరుమలాయ పాలెం ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని, ఆశా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గర్భిణీ మహిళలను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న వసతులను వినియోగించుకుంటూ ప్రసవాల సంఖ్య పెంచాలని ఆ దిశగా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో నూతనంగా 26 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయి లో పరిశీలించారు. నిర్మాణాలకు ఉపయోగించే కాంక్రీట్, సిమెంట్, ఐరన్ ల నాణ్యత ను పర్యవేక్షించారు. హాస్పిటల్ లో గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం వైద్య రంగ అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. మండల, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు. పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న ఆస్పత్రి భవన నిర్మాణ పనులు, పూర్తి చేసి, కావలసిన వైద్య పరికరాలు, మౌళిక సదుపా యాలు ఏర్పంచుకొని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెం ట్ డా.కృప ఉష్రశ్రీ, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, తిరు మలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మొక్కలు నాటిన సర్పంచ్ బండి రేణుక శంకర్

పీపుల్స్‌డైరీ–నడికూడ : నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో గ్రామ సర్పంచ్ బండి రేణుక శంకర్ మొక్కలను నాటారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని ప్రతి ఒక్కరూ ఏదో ఒక సందర్భంలో మొక్కలను నాటాలని లేదా పిల్లల పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటాలని తల్లిదండ్రులను ఈ సందర్భంగా కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ చెట్లు మనకు ప్రాణవాయువైన ఆక్సిజన్‌ను అందిస్తాయని, చెట్లు పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుతాయని, చెట్లు మనకు నీడను ఇస్తాయని, పండ్లు, పూలు మరియు ఔషధాలను అందిస్తాయని, వర్షపాతం పెరగడానికి సహాయపడతాయని, నేల కోతను నివారిస్తాయని,పక్షులు మరియు జంతువులకు చెట్లు ఆశ్రయం కల్పిస్తాయని, వాతావరణ సమతుల్యతను కాపాడుతాయని, ప్రతి మనిషి కనీసం ఒక చెట్టును నాటాలని, చెట్లను రక్షించడం మన అందరి బాధ్యత అని అన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రము 1, 2 లలో సర్పంచ్ బండి రేణుక శంకర్ అంగన్వాడి విద్యార్థులకు ఉచిత యూనిఫాం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఉపాధ్యాయులు కంచరాజు కుమార్, పుల్లూరి రామకృష్ణ, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్యా, గ్రామపంచాయతీ సిబ్బంది శరత్, ఆయాలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎరువులు, విత్తనాల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు...




**ఖమ్మం, జూన్ 19 (పీపుల్స్ డైరీ) :** నకిలీ విత్తనాలు, పురుగుమందుల విక్రయాలను కట్టడి చేస్తూ..నాణ్యమైన విత్తనాలు, ఎరువులు రైతులకు అందేలా చూడడం కోసం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కారేపల్లి మండలంలోని పలు ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులను సందర్శించి, ఆకస్మిక తనిఖీలు నిర్వహించామని కారేపల్లి ఎస్సై గోపి, వ్యవసాయ శాఖ ఏవో అశోక్ తెలిపారు. విక్రయాల రికార్డులు, స్టాక్ వివరాలు, లైసెన్సులు, బిల్లుల నిర్వహణ, నిల్వల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని తనిఖీ చేశారు. అలాగే ప్యాకెట్లపై ఉన్న వివరాలు, తయారీ తేదీలు, గడువు తేదీలు, కంపెనీ గుర్తింపు తదితర అంశాలను పరిశీలించారు. రైతులను మోసం చేసే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు లేదా నాసిరకం పురుగుమందులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణాల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే కేసులు నమోదు చేసి, పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు వ్యవసాయ సీజన్ ప్రారంభంలో విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాల ని సూచించారు. బిల్లు లేకుండా కొనుగోలు చేసిన వస్తువుల విషయంలో భవిష్యత్తులో సమస్యలు తలెత్తితే చర్యలు తీసుకోవడం కష్టమవుతుందని తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 19 (పీపుల్స్ డైరీ) :** ఇల్లందు మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సందీప్ కి 22వ వార్డు మాజీ కౌన్సిలర్ అంకపాక నవీన్ కుమార్ మిత్రబృందం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఇల్లందు పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. పట్టణంలో పారిశుధ్యం, మౌలిక వసతుల మెరుగుదల, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం వంటి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఇల్లందు పట్టణాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా నడిపిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ, నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని కమిషనర్ సందీప్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ మధుకర్, ప్రసాద్ పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు : సీఐ వెంకటేశ్వర్లు

**కరకగూడెం, జూన్ 19(పీపుల్స్ డైరీ) :** ఖరీఫ్ సీజన్ ప్రారంభం నేపథ్యంలో కరకగూడెం మండలంలోని ఫెర్టిలైజర్, విత్తనాల దుకాణాల్లో శుక్రవారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ ఐ నాగేశ్వరావు లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కరకగూడెం మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని పలు దుకాణాలను తనిఖీ చేశారు. విత్తనాల స్టాక్ రిజిస్టర్లు, లైసెన్సులు, బిల్ బుక్స్, గోడౌన్లను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులకు అమ్ముతున్న పత్తి, మిర్చి, వరి విత్తనాల బ్యాచ్ నంబర్లు, ఎక్స్‌పైరీ తేదీలు సరిచూశారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, “రైతుల జీవితాలతో చెలగాటమాడే నకిలీ విత్తనాల దందాను ఉపేక్షించేది లేదు. లైసెన్స్ లేకుండా, బిల్లులు ఇవ్వకుండా నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులు అమ్మినట్లు తేలితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం” అని హెచ్చరించారు. నకిలీ విత్తనాల సమాచారం



ఉంటే వెంటనే డయల్ 100కు గానీ, స్థానిక పోలీస్ స్టేషన్‌కు గానీ తెలియజేయాలని కోరారు. అలాగే షాపు యజమానులు రేట్ల పట్టికను అందరికీ కనిపించేలా ఉంచాలని ఆదేశించారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**కరకగూడెం, జూన్ 19(పీపుల్స్ డైరీ) :** పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కరకగూడెం మండలానికి చెందిన 23 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.11,27,000 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటోందన్నారు. ప్రజల అవసరాల సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తూ, వైద్య ఖర్చులు, ఇతర అత్యవసర అవసరాలకు సహాయం అందిస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో యువత, రైతులు, పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజా సమస్యల పరిష్కారం



కోసం ఆయన చేస్తున్న పోరాటం అందరికీ స్ఫూర్తిదాయక మని అన్నారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి యర్ర సురేష్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగబండి వెంకటేశ్వర్లు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు చౌలం కేశవరావు, మాజీ సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు, వివిధ గ్రామ సర్పంచ్ లు, నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయం సమక్షంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు

**కరకగూడెం, జూన్ 19 (పీపుల్స్ డైరీ) :** పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి కరకగూడెం మండలంలో మరింత బలం చేకూరింది. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. కరకగూడెం మండలంలోని రాళ్లవాగు పెద్దమ్మ తల్లి గుడి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో కన్నాయిగూడెం గ్రామపంచాయతీకి చెందిన ఇండిపెండెంట్ ప్రజాప్రతినిధులు సర్పంచ్ కల్తీ విజయ్, ఉప సర్పంచ్ స్వర్ణలత, నలుగురు వార్డు సభ్యులతో పాటు 25 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు.అలాగే బట్టుపల్లి గ్రామపంచా యతీకి చెందిన టీడీపీ నాయకులు ఆవుదొడ్డి శ్రీనివాస్, రామారావు మాటూరి, ఉప్పలి నాగేష్, మాటూరి బాబు తదితరులతో పాటు 15 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరి తమ మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కొత్తగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని అన్నారు. ప్రజల ఆశయాలకు



అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ కరకగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి యర్ర సురేష్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ నాగబశీడి వెంకటేశ్వర్లు,ముఖ్య నాయకులు రాందాస్ నాయక్, జలగం కృష్ణ,గోగ్గలి రవి, కన్నాయిగూడెం గ్రామ పెద్దలు కోడెం నాగేశ్వరావు,ఊకె కేశవరావు, కలం లక్ష్మయ్య, కలం నాగేశ్వరావు, ఇరప బుచ్చయ్య, ఇరప వెంకటనరసయ్య, కలం నరసయ్య, కలం సాగర్, కలం సాంబమూర్తి, తోలం రమేష్, కోడెం రామారావు, ఒకే గణేష్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com